JEE ADV - 2024
జేఈఈ-అడ్వాన్స్‌డ్‌లో అన్ని కేటగిరీల్లో 6 ఫస్ట్ ర్యాంకులతో నారాయణ ఏకఛత్రాధిపత్యం
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

JEE ADV - 2024
అన్ని కేటగిరీల్లో 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు నారాయణవే
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

హైదరాబాద్ f : fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 10+4 వెల: 6.50

45 YEARS OF EXCELLENCE

JEE ADV. 2024

SRAMAYEVA JAYATHE
NARAYANA EDUCATIONAL INSTITUTIONS

6 ఫస్ట్ ర్యాంకులతో... సూపర్ SIX ఫలితాల పవర్ స్టార్ నారాయణ

ఆల్ కేటగిరీ ర్యాంకులు

AIR 1st — OBC-NCL — MATCHA BALAADITYA* HT No: 245005057
AIR 1st — ST — SUMUKH M G* HT.NO: 242059343 (DLP)
AIR 1st — SC — RAGHAV SHARMA* HT No: 242053073 (DLP)
AIR 1st — PWD — SREE CHARAN.CH* HT No: 246162014 (DLP)
AIR 1st — PWD — BIBASWAN BISWAS* HT No: 245058146 (DLP)
AIR 1st — GEN EWS PWD — GUNDA JOSHMITHA* HT No: 246046005

ఓపెన్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాలతో పాటు సౌతిండియాకు వచ్చిన బెస్ట్ ర్యాంక్ 3 ఆ ర్యాంక్ సాధించింది నారాయణే.

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో 10 లోపు ఆల్ కేటగిరీ ర్యాంకులు,

2 — B CHARAN HT No: 246161542
2 — KANCHI VISHRUTH HT No: 246124056
3 — SANDESH BHOGALAPALLI HT No: 246136003
3 — DHANUSH SANJAY NIDAMANURI HT No: 246011188
3 — VIVEK TEJA SAPAVATH HT No: 246150040
4 — RISHIVARDHAN MAJJI HT No: 245014078
4 — ARADHANA R HT No: 246094025
5 — MOHITH JAGANNADHAM HT No: 246157391
5 — HIMANSHU THALOR HT No: 242050438
6 — RAJDEEP MISHRA HT No: 241016176
6 — ASHWARY VERMA HT No: 241014166
7 — GUNDA JOSHMITHA* HT No: 246046005
7 — SRI SURYA VARMA DATLA HT No: 246124096
8 — NILKRISHNA NIRMALKUMAR GAJRE HT No: 241110162

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో 10-20 లోపు ఆల్ కేటగిరీ ర్యాంకులు,

11 — BALAADITYAM HT No: 245005057
11 — SURAJ SHAIK HT No: 246036009
12 — BULA HANESHA HT No: 246154129
12 — RAGHAV SHARMA HT No: 242053073
14 — SAYANDEEP HALDAR HT No: 244036114
16 — BISMIT SAHOO HT No: 242072080
17 — ARYAN PRAKASH HT No: 241104226
19 — DONTHULA SAI VIVEK HT No: 246158698
20 — AMOGH AGRAWAL HT No: 241050091
20 — Y. KETAN REDDY HT No: 246161576

ఆల్ కేటగిరీ 10లోపు 20 ర్యాంకులు
ఓపెన్ కేటగిరీ 100లోపు 31 ర్యాంకులు
ఆల్ కేటగిరీ 100లోపు 127 ర్యాంకులు
ఆల్ కేటగిరీ 1000లోపు 873 ర్యాంకులు
TOTAL SELECTIONS 3816+

Toll Free: 1800 102 3344
SUBSCRIBE /TheNarayanaGroup

drusya.in
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice


ఐఐటి జగతిపై చెరిగిపోని సంతకం...
మేధోప్రపంచంలో తిరుగులేని దిగ్గజం...నారాయణ
జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో 100 లోపు ఆల్ కేటగిరీ ర్యాంకులు,
AIR 24 KUNCHAM SHIVA HT. No.: 246121222
AIR 25 VIVEK NAGELLI HT. No.: 246157667
AIR 27 BADRINADH VARMA B HT. No.: 246014058
AIR 27 ARJAV JAIN HT. No.: 242002218 (DLP)
AIR 28 SHEKHAR JHA HT. No.: 242031290 (DLP)
AIR 31 SUSHANTH P HT. No.: 246149232
AIR 31 ISHAN GUPTA HT. No.: 242014288 (DLP)
AIR 33 SPARSH GUPTA HT. No.: 247019253 (DLP)
AIR 34 POLISETTY RITISH BALAJI HT. No.: 246161257
AIR 35 SARVAJITH KOLANU HT. No.: 246138129
AIR 36 AARUSH C HT. No.: 241050053
AIR 37 REVANTH ESWAR D HT. No.: 245014025
AIR 40 HARIPREETH P.S HT. No.: 246130165
AIR 40 ARNAV BARANWAL HT. No.: 242052079 (DLP)
AIR 42 SIDDHARTHI VIVEKANAND HT. No.: 246047026
AIR 44 SHRIJANI KOREPAKA HT. No.: 246183040
AIR 45 DHANUSH SANJAY N HT. No.: 246011188
AIR 49 BODIGEPALLY ARNAV B HT. No.: 246166124
AIR 49 AVADH HINDOCHA HT. No.: 241021073 (DLP)
AIR 50 DEV RAJ DAS HT. No.: 242103211
AIR 51 B CHARAN HT. No.: 246161542
AIR 51 RISHI GOUTHAM B HT. No.: 246153396
AIR 54 SAI TEJESH D HT. No.: 246056017
AIR 59 RISHIVARDHAN MAJJI HT. No.: 245014078
AIR 63 HUNDEKAR VIDITH HT. No.: 246163469
AIR 66 MRIGANK GOEL HT. No.: 241007021 (DLP)
AIR 69 SATYAM RAKESH SHARMA HT. No.: 241153239
AIR 69 VARUN SAI POTHULA HT. No.: 246158603
AIR 70 SRI SURYA VARMA D HT. No.: 246124096
AIR 72 B VENKATA SAKETH HT. No.: 246150205
AIR 73 MAHATHI REDDY CH HT. No.: 246049273
AIR 74 BHARATH KUMAR B HT. No.: 245010213
AIR 74 HIMANSHU THALOR HT. No.: 242050438 (DLP)
AIR 75 HEMANTH ALLU HT. No.: 245008033
AIR 76 EPPA LAXMI NARASIMHA HT. No.: 246154128
AIR 77 REVANTH SAI P HT. No.: 245010574
AIR 77 MD EMAAD ARIF HT. No.: 242054030 (DLP)
AIR 78 E SAI SHERVAN HT. No.: 246120066
AIR 81 SRINANDAN M HT. No.: 246162431
AIR 81 SAMNAVDEEP K HT. No.: 245010372
AIR 82 AMBAR GOGIA HT. No.: 2422014235 (DLP)
AIR 85 P SAI SINDHUSH HT. No.: 246121033
AIR 85 BIBASWAN BISWAS HT. No.: 245058146 (DLP)
AIR 87 MORA. ADARSH HT. No.: 246161228
AIR 87 V V AKASH REDDY HT. No.: 246053404
AIR 87 DEVANSH GATTANI HT. No.: 241113047 (DLP)
AIR 88 SATEESH KUMARCHINTU HT. No.: 245007385
AIR 89 JAIVEER SINGH HT. No.: 242061031 (DLP)
AIR 90 KRISHIV GOYAL HT. No.: 241101225
AIR 91 AMAR SINHA HT. No.: 242057008 (DLP)
AIR 94 NV SRI HARSHA HT. No.: 246037052
AIR 94 N NIRMALKUMAR HT. No.: 241110162 (DLP)
AIR 99 TANAY KAKLIYA HT. No.: 242057318 (DLP)
అడ్మిషన్ల కొరకు మీకు దగ్గరలోని బ్రాంచీలను సంప్రదించండి
JEE ADV. Repeater Batch starts from 15th June 2024
Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams
Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice
Scan QR For Admissions
SRAMAYEVA JAYATHE
NARAYANA EDUCATIONAL INSTITUTIONS
Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344 | /TheNarayanaGroup | www.narayanagroup.com

JEE ADVANCED 2024 4,187+ శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో JEE ADVANCED 2024 టాప్ 500 లోపు 122 ర్యాంకులు | టాప్ 1000 లోపు 203 ర్యాంకులు

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 10+4 వెల: 6.50



JEE ADVANCED 2024 ఫలితాలు

Infinity Learn 39

ALL INDIA 1 RANK

RAGHAV SHARMA H.T. NO: 242053073* EWS

## శ్రీచైతన్య విద్యార్థులమైన మేము...

పటిష్ఠమైన ప్రోగ్రాములతో... IITలో సాధించిన ఈ బెస్ట్ ర్యాంకులతో మా తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయిలో ఉంటామని ప్రమాణం చేస్తున్నాం

ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 10 లోపు 5 ర్యాంకులు

ALL INDIA OPEN CATEGORY RANK 4 — 337 MARKS 360 — RHYTHM KEDIA H.T. No: 247025176*

**పరీక్షా విధానంపై పట్టు వచ్చింది**

నేను IIT-JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య పటిష్ఠమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీకెండ్ టెస్టులు, యూనిట్ టెస్టులు, గ్రాండ్ టెస్టుల ద్వారా చాలా ప్రశ్నల అధ్యయనం చేయడమే కాకుండా అధ్యాపకుల ప్రోత్సాహమే నన్ను విజేతగా నిలిపాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 6 — 334 MARKS 360 — PUTTI KUSHAL KUMAR H.T. No: 246150349

**రివిజన్ ప్రోగ్రామ్‌తో నేను ఎంతో నేర్చుకున్నాను**

నేను IIT -JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 6వ ర్యాంక్ సాధించి, నా తల్లిదండ్రుల కలలను సాకారం చేశాను. IIT లక్ష్యంగా రూపొందించిన ప్రోగ్రామ్స్ వల్లనే నేను నా IIT లక్ష్యాన్ని ఈజీగా సాధించాను. IPL Super 60 ప్రోగ్రామ్ లోని 2 గంటల బోధన, 9 నెలల రివిజన్ ప్రోగ్రామ్ లోని పార్టు టెస్టులు, గ్రాండ్ టెస్టులు, వీక్లీ అసైన్మెంట్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 7 — 333 MARKS 360 — RAJDEEP MISHRA H.T. No: 241016176*

**ప్రశ్నాపత్రాల స్టాండర్డ్ నన్ను ఎప్పుడూ ఎలర్ట్ చేసింది**

నాకు IIT-JEEలో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 7వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య ప్రోగ్రాములు, స్టడీమెటీరియల్స్, రెగ్యులర్ గ్రాండ్ టెస్టు, Indepth Micro Analysis వల్లనే ఈ విజయం సాధ్యమయింది. గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ డౌట్ క్లియరింగ్ సెషన్లు, సబ్జెక్ట్ వారీగా, కాన్సెప్ట్ బలోపేతం చేసే సెషన్లు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. శ్రీచైతన్య బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 9 — 329 MARKS 360 — DHRUVIN HEMANT DOSHI H.T. No: 241106162

**నాకున్న ఒత్తిడిని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంచారు**

IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 9వ ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. శ్రీచైతన్య ఒత్తిడిలేని శిక్షణ, పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక, స్టడి మెటీరియల్ వల్లనే నేను ఐఐటీ క్రాక్ చేశాను. కేర్, మోటివేషన్, హైజీనిక్ ఫుడ్ తో ఇంటిని మరిపించే హాస్టల్ ఎన్విరాన్మెంట్ కారణంగా మాకు చదువుపై ఫోకస్ పెరిగింది. నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచిన శ్రీచైతన్య విద్యాసంస్థ మేలు ఎప్పటికి మరచిపోలేను.

ALL INDIA OPEN CATEGORY RANK 10 — 329 MARKS 360 — A S S D B SIDHVIK SUHAS H.T. No: 246119101

**ఎగ్జామ్ ఎనాలసిస్ నా తప్పులను తెలిసేలా చేసింది**

నేను IIT-JEE 2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ సాధించగలిగానంటే ఇందుకు ప్రధాన కారణమైన శ్రీచైతన్య IPL, Super 60 ప్రోగ్రామ్స్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానము, ఎర్రర్ అనాలసిస్ తో పాటు అధ్యాపకులు వ్యక్తిగతశ్రద్ధతో సందేహాలు నివృత్తి చేయడం, మేనేజ్మెంట్ స్నేహ పూర్వక ప్రోత్సాహంతో నా ఆశయానికి వెన్నుదన్నుగా నిలిచిన శ్రీచైతన్యకి కృతజ్ఞతలు.

### ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 100 లోపు 30 ర్యాంకులు

12 RANK RAGHAV SHARMA H.T. No: 242053073*
14 RANK VEDANT SAINI H.T. No: 247004173
16 RANK BISMIT SAHOO H.T. No: 242072080*
28 RANK SHEKHAR JHA H.T. No: 242031290*
31 RANK ISHAAN GUPTA H.T. No: 242014288*
34 RANK N SIDDHARTH REDDY H.T. No: 246053446
38 RANK AKSHAR ZALA H.T. No: 241019087*
43 RANK KESHAV SINGHAL H.T. No: 242027289*
55 RANK SATIVADA JYOTHIRADITYA H.T. No: 246022079
57 RANK AADITYA KUMAR H.T. No: 242067130*
68 RANK MAYANK JAIN H.T. No: 247004363
71 RANK P V S D SAI MOHITH H.T. No: 246008172
74 RANK HIMANSHU THALOR H.T. No: 242050438*
77 RANK MOHAMMAD EMAAD ARIF H.T. No: 242054030*
83 RANK AMAAN KHAN H.T. No: 242026030*
85 RANK BIBASWAN BISWAS H.T. No: 245058146*
88 RANK FENIL MAYANK PATEL H.T. No: 241006043*
91 RANK AMAR SINHA H.T. No: 242057008*
93 RANK HARDIK AGGARWAL H.T. No: 247007101*
94 RANK G N NIRMALKUMAR H.T. No: 241110162*
95 RANK UJJWAL SINGH H.T. No: 242050207*
96 RANK ANIKET KUMAR H.T. No: 243035068
97 RANK M E VENKATA PARTHIV H.T. No: 246162250
99 RANK TANAY CHETAN KAKLIYA H.T. No: 242057318*
100 RANK T V S SAI NAGA BHUSHAN H.T. No: 246016038

### ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

ఆలిండియా 1 RANK BIBASWAN BISWAS* H.T. NO: 245058146 (SC)
ఆలిండియా 3 RANK SALLURI VIVEK H.T. NO: 246133127 (SC)
ఆలిండియా 4 RANK VASANTA SRIRAJ H.T. NO: 246162238 (ST)
ఆలిండియా 5 RANK HIMANSHU THALOR* H.T. NO: 242050438 (OBC)
ఆలిండియా 6 RANK RAJDEEP MISHRA* H.T. NO: 241016176
ఆలిండియా 8 RANK P V S D SAI MOHITH H.T. NO: 246008172 (EWS)
ఆలిండియా 9 RANK M E VENKATA PARTHIV H.T. NO: 246162250 (EWS)
ఆలిండియా 10 RANK A S S D B SIDHVIK SUHAS H.T. NO: 246119101

ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 100 లోపు 30 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 500 లోపు 122 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 1000 లోపు 203 ర్యాంకులు
ఆలిండియా ఆల్ క్యాటగిరి 100 లోపు 146 ర్యాంకులు
ఆలిండియా ఆల్ క్యాటగిరి 1000 లోపు 721 ర్యాంకులు

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net

4,187+ JEE ADVANCED - 2024లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

## IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

HYDERABAD
BOYS RESIDENTIAL - 91000 65899 / 91774 22235 87126 00768 / 87126 00769
GIRLS RESIDENTIAL - 91770 46533 / 91000 91871 89779 05063 / 89779 05064
DAY SCHOLARS - 99486 76603 / 98661 08338

| ALL INDIA / STATE RANKS | JEE MAIN-2024 | JEE ADV-2024 | AP EAPCET | TS EAPCET |
|---|---|---|---|---|
| <=2500 | 100% | 100% | 80% | 80% |
| <=5000 | 100% | 100% | 60% | 60% |
| <=10000 | 75% | 75% | 30% | 30% |
| <=20000 | 50% | 50% | 20% | 20% |
| SC/ST/PW BEST RANKERS | 60% | 60% | | |

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN Knowledge Hub NEET | IIT JEE | FOUNDATION COACHING CENTRES www.srichaitanyaknowledgehub.com

KUKATPALLY : 91774 44352
AMEERPET : 95151 11054
KONDAPUR : 95151 11428
VISAKHAPATNAM : 91774 44307
DILSUKHNAGAR : 91774 44326
HIMAYATNAGAR : 91774 44341
TRIMULGHERRY : 91774 44837

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP/AITS

వార్త

మనిషిలో ఎన్ని సుగుణాలున్నా, విజ్ఞత, వివేకాలు ఉపయోగపడినంతగా మరేవీ ఉపయోగపడవు.


-ప్లినీ

# ఒత్తిడి లేని చదువులు కావాలి

**పిల్లల మానసిక పరిపక్వత ఆధారంగా విద్యనందించే సంస్కృతి ప్రతి పాఠ శాలలో కొనసాగాలి. ఆధునిక కాలమాన పరిస్థితులకు అను గుణంగా రూపుదిద్దుకున్న శాస్త్రీయ కరికులాన్ని నేడు పిల్లల కు అందించవలసిన అవసరం ఉంది. విద్య అనేది విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ఆటలు, పాటలు లాంటి వినోద కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలి. పిల్లలకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యలో ఉన్నబోధనా పద్ధతు లను అవలంభిస్తూ విద్యాసామర్థ్యాలను సాధించాల్సిన అవ సరం ఉంది. ఆంగ్ల మాధ్యమాన్ని బోధిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విద్యారంగ నిపుణులు సూచించిన శాస్త్రీయ కరికులంతో కూడుకున్న ప్రభుత్వ పుస్తకాలను వినియోగిస్తూ ప్రైవేట్ పాఠ్యపుస్తకాలను నిషేధించాలి. అప్పుడు విద్యార్థులపై ఒత్తిడిని తగ్గి సృజనాత్మకతతో కూడుకున్న విద్యా విధానానికి బాటలు పడతాయి.**

**పిన్నింటి బాలాజీ రావు**

నేడు విద్యార్థి పరిసరాలలో మమేకమైన జ్ఞానానికి దూరమై మార్కుల మోజులో పట్టి బట్టీ చదువులను ఆశ్రయిస్తున్నాడు. ప్రస్తుత విద్యా విధానం ప్రాథమికస్థాయి నుండే విద్యార్థులకు పోటీ ప్రపంచాన్ని అలవాటు చేయాలనే తపనతో ఎక్కువ శాతం విద్యాసంస్థలు పిల్లలను ఆట, పాటలకు కూడా తీరిక లేకుండా చేస్తూ విద్యార్థులకు ఒత్తిడి పెంచే విధంగా రూపుదిద్దుకుంది. ఈ ఒత్తిడితో కూడిన విద్య వల్ల ఆశించిన మార్కులు వస్తున్నాయనే భ్రమలో ఉన్నారే గాని ఆ మార్కులు విద్యార్థుల ఆలోచన విధానాన్ని మెరుగుపరిచేలా చేయలేవని గమనించే స్థితిలో చదువు అర్థం కానప్పుడు బట్టీసాధనం అవుతుంది. ఇంగ్లీషు మీడియం బడుల్లో భాష మీద పట్టురాకమునుపే ఆ భాషలో చదువుచెప్పటం వల్ల అర్థంకాదు. అర్థంకాని చదువుతో మార్కులు తెచ్చుకోవాలిఅంటే పిల్లలకు బట్టీనేదారి. అర్థం చేసుకుని చదివితే అరగంటలో అయ్యే పాఠానికి బట్టీపెట్టడం కోసం కొన్ని గంటలు కుస్తీపడాలి. పైగా బట్టీ పెట్టింది ఎక్కువ కాలం గుర్తుండదు కనుక మళ్లీ దాన్ని తిరగతోడుతూ ఉండాలి. ఇందువల్ల చదువుకోసం మామూలుగా వెచ్చించాల్సిన సమయం కంటే అదనపు సమయం కావాలి. బట్టి చదువు వల్ల బుద్ధి వికాసానికి, వ్యక్తిత్వ ఎదుగుదలకు ఉపయోగపడే చదునేతర కార్యక్రమాలకు కోత పడుతుంది. ఇందువల్ల పరిస్థితులకు తగ్గట్టు సర్దుకుపోయే నైపుణ్యాలు ఈతరం పిల్లల్లో పెంపొందడం లేదు. అవి కొంత మందిలో పెంపొందించినా బడితో సంబంధం లేకుండా వారి తల్లిదండ్రులు తీసుకున్న అదనపు జాగ్రత్తల వల్ల అయి ఉంటుంది. మార్కులతో సంబంధం లేని ఇలాంటి నైపుణ్యాలను నేర్పే తీరికా, అవసరమూ ప్రస్తుత బడులకు లేదు. మార్కులు వస్తున్నాయాలేదా అన్నదే వారికి గీటురాయి. బిడ్డలు ఎదిగాక, జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న ప్రతికూల పరిస్థితుల్ని కూడా ఎదుర్కొనే చేవలేని వారుగా, సామాజిక చైతన్యం లేనివారుగా తయారు అవుతున్నారు. అందుకనే పాతికేళ్లకు మునుపు కనీ వినీ ఎరగని, చదువు ఒత్తిడి అనే గుదిబండ ఇప్పుడు పిల్లల మెడలో వేలాడుతోంది. విద్య వంటి అనేక విషయాల్లో బ్రిటిష్ వారి విధానాలనే ఇప్పటికీ అవలంబిస్తున్నాం. గుమస్తా గిరికి అవసరం వచ్చే చదివే నేర్చుకుంటున్నాం. వీటికి తోడు ఇప్పటి జీవనానికి దూరంగా, మామూలు జీవితానికి సంబంధం లేని పాఠాలు, బయటికి వచ్చాక తరగతి గదిలో నేర్చుకున్నది నిజ జీవితంలో ఎక్కడ ఉపయోగపడ్తుందో తెలియక ఎంతోమంది విద్యార్థులు అయోమయానికి గురి అవుతున్నారు. ఫ్యూచర్‌లో ఏమవ్వాలి అని ఆలోచించుకునే స్వేచ్ఛ తల్లిదండ్రులు ఇవ్వడం లేదు. విద్యాసంస్థలు ఆ చిన్నపాటి కలల్ని వీక్లీ టెస్ట్‌లు, స్పెషల్ క్లాసులు అంటూ చంపేస్తున్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను పరిగణనలోకి తీసుకోకుండా విషయజ్ఞానాన్ని పిల్లలపై రుద్దడం జరుగుతుంది. నేటి విద్యాసంస్థలు బట్టీ చదువు



లతో ర్యాంకులను, మార్కులను చూపెడుతూ సమాజాన్ని మెప్పించే సంస్కృతినీ పెంచి పోషిస్తున్నారు. ప్రతి యేడాది వందల సంఖ్యలో విద్యార్థులు మార్కుల టెన్షన్‌తో ఇంట్లో, కాలేజ్ ప్రెజర్‌తో మానసికంగా ఒత్తిడికి లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ విద్యార్థుల బలవంతపు చావులు ఆపాలంటే మార్పురావాల్సింది విద్యార్థుల్లో మాత్రమే కాదు. లక్షల మొత్తం ఫీజులు దొబ్బేసి విద్యార్థులను గంటలకు గంటలు క్లాస్ రూమ్స్‌లో ఉంచేసి వారి బుర్ర టెక్స్ట్‌బుక్స్ తప్ప మరో విషయం గురించి ఆలోచింపనివ్వని విద్యాసంస్థల్లో మార్పు రావాలి. ఎక్కువ మార్కులు రావాలని తమ బిడ్డలపై తీవ్ర ఒత్తిడి తెస్తున్న తల్లిదండ్రుల్లోమార్పు రావాలి. ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్న యువజనుల్లో మార్పురావాలి. మార్కులతో విద్యార్థిని అంచనా వేసే పరీక్షా విధానంలో మార్పురావాలి. ప్రభుత్వ కరికులంలో మార్పు రావాలి. తగినంత నిద్ర విశ్రాంతి కూడా లేకుండా గంటల తరబడి చదివితే ఆరోగ్యం పాడై తగిన నిద్ర లేకపోవడం వలన బుర్ర మొద్దుబారి చదివిన విషయాలు గుర్తురాక చివరికి చదివినా ప్రయోజనం కూడా దక్కకుండాపోయే ప్రమాదం ఉంది. విద్యార్థులు పెరిగే కొద్దీ వాళ్లు నేర్చుకోవలసిన విజ్ఞాన, నైపుణ్య విధానాలను కూడా విద్యావేత్తలు క్రోడీకరించారు. అంటే చిన్నప్పుడు సరళమైన విధంగా పెరిగే కొద్దీ క్లిష్టమైన విధంగా నేర్చుకోవాలి. చదువు ముగిసే సమయానికి సంక్లిష్టమైన విషయాలను అర్థం చేసుకోవడమేకాక అంతకంటే క్లిష్టమైనవి రూపొందించాల్సిన బాధ్యత కూడా ఎప్పటికప్పుడు విద్యార్థుల మీద ఉంటుంది. ఉదాహరణకు వేదకాలంలోనే పిల్లలు ఒక చదువుకునే విషయాన్ని 25 శాతం ఉపాధ్యాయుడి ( తల్లిదండ్రులు కూడా కావొచ్చు) ద్వారా, 25 శాతం ఇతర పిల్లలతో చర్చించడం ద్వారా, 25 శాతం సొంతంగా, చివరి 25 శాతం ఉత్తరోత్తర కాలంలో (లోతుగా ఆలోచించడం, అనుభవాలు, పరిశోధనల ద్వారా) నేర్చుకుంటారని ప్రమాణీకరించారు. ఇప్పుడు మొత్తం విషయాన్ని (100శాతం)స్కూల్లో టీచరు ద్వారానే నేర్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఎంత అసమంజసమో వేరే చెప్పక్కర్లేదు. ఆధునిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం పిల్లలు వివిధ పద్ధతుల్లో నేర్చుకుంటారు. కొంత మాటల ద్వారా, మరికొంత బొమ్మల ద్వారా (చిత్రాలు, గ్రాఫులు వీడియోలు) కొంత సమాచారం ద్వారా మరికొంత ఆలోచన ద్వారా, కొంత వెంటనే, మరికొంత నిదానంగా, ఇలా వివిధ రకాలుగా. కాబట్టి చదువునేర్పే ఇవన్నీ ఉన్నప్పుడే నేర్చుకోవడం సంపూర్ణమవుతుంది. పిల్లల మానసిక పరిపక్వత ఆధారంగా విద్యనందించే సంస్కృతి ప్రతి పాఠశాలలో కొనసాగాలి. ఆధునిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా రూపుదిద్దుకున్న శాస్త్రీయ కరికులాన్ని నేడు పిల్లలకు అందించవలసిన అవసరం ఉంది. విద్య అనేది విషయ పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ఆటలు, పాటలు లాంటి వినోద కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయాలి. పిల్లలకు పాఠ్యాంశాలు బోధించేటప్పుడు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యలో ఉన్నబోధనా పద్ధతులను అవలంభిస్తూ విద్యాసామర్థ్యాలను సాధించాల్సిన అవసరం ఉంది. ఆంగ్ల మాధ్యమాన్ని బోధిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విద్యారంగ నిపుణులు సూచించిన శాస్త్రీయ కరికులంతో కూడుకున్న ప్రభుత్వ పుస్తకాలను వినియోగిస్తూ ప్రైవేట్ పాఠ్యపుస్తకాలను నిషేధించాలి. అప్పుడు విద్యార్థులపై ఒత్తిడిని తగ్గి సృజనాత్మకతతో కూడుకున్న విద్యా విధానానికి బాటలు పడతాయి. ●

# హక్కుల ఉల్లంఘనవల్లే 'బ్లాక్‌లిస్ట్'!

ప్రపంచ దేశాల్లో భౌగోళిక విస్తరణకాంక్షలు పెరిగిపోవడం, తెగలమధ్య వైరం వెరసి యుద్ధాలకు దారితీస్తోంది. ఇటీవలికాలంలో ప్రత్యేకించి చూస్తే ఉక్రెయిన్‌పై రష్యాదండయాత్ర అలాగే ఏడు నెలలుగా పాలస్తీనా ప్రాంతంపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధకాండ ఈకోవలోనికే వస్తాయి. గతఏడాది హమాస్ ఇజ్రాయిల్ భూభాగంలోకి చొరబడి చేసిన దాడులతో ఇజ్రాయిల్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోయింది. మద్దతిస్తున్న కొన్ని దేశాలపైనా ఇజ్రాయిల్ దాడులకు తెగబడింది. వీటిలో ఇరాన్‌పైన క్షిపణుల దాడిచేసినా ఇరాన్ ప్రతిఘటించడంతో కొంతమేర తగ్గింది. ఇప్పుడు పాలస్తీనాలోని గాజాస్ట్రిప్, రఫా ప్రాంతాలపై ఇజ్రాయిల్ తన క్షిపణులతో విరుచుకుపడుతోంది. ప్రపంచదేశాలు ఈ యుద్ధకాండను నిలిపివేయాలని పదేపదే విజ్ఞప్తులు హెచ్చరికలు చేసినా ఇజ్రాయిల్ పట్టించుకునే స్థితిలోలేదు. ఎకాఎకీన మొత్తం పాలస్తీనా భూభాగాన్ని ఏనాటికైనా ఇజ్రాయిల్‌లో విలీనం చేసుకోవడం ఒక్కటే తమ లక్ష్యం అన్నట్లుగా ఇజ్రాయిల్ భావిస్తోంది. ఈనేపథ్యంలో దాడులకు, దమనకాండకు గురవుతున్న ప్రజల జీవితాలు దుర్భరం అవుతున్నాయి. పొరుగుదేశాలకు వలసలువెళ్లాలన్నా ఆదేశాల్లో మరింతగా అణచివేత ఎదురవుతోంది. దీనితో ఇప్పుడు పాలస్తీనా ప్రజలకు ఎటువెళ్లాలో తోచనిపరిస్థితి. ఈనేపథ్యంలో ఐక్యరాజ్యసమితి దమనకాండకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌ను మానవహక్కుల పరంగా బ్లాక్ లిస్ట్‌లో చేర్చడం కొంత ఉపశమనం కలిగించింది. చిన్నపిల్లలు, సామాన్య పౌరులపై కాల్పులు జరపకూడదన్నది యుద్ధనీతి. అంతర్జాతీయ మౌలిక సూత్రాలను ఉల్లంఘించి ఇజ్రాయిల్ దాడులకు తెగబడుతోందని సమితి ఇప్పుడు ఇజ్రాయిల్‌ను బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చడం జరిగింది. అయితే ఈపరిణామంతో ఇజ్రాయిల్ మరింత ఆవేశకావేశాలకులోనై దాడులను ఉధృతం చేయవచ్చు. ఇప్పటికే ఆ దేశప్రధాని ఐక్యరాజ్య సమితి నిర్ణయాన్నితీవ్రంగా వ్యతిరేకించారు. చిన్నారులపై సాయుధ చర్యలు వివాదం కింద ఇజ్రాయిల్‌ను మానవ హక్కుల ఉల్లంఘన కింద బ్లాక్‌లిస్ట్‌లో చేర్చింది. హమాస్ ప్రకటించిన అవాస్తవాలను పరిగణనలోనికి తీసుకుని ఇజ్రాయిల్‌ను బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చడం సమితి చరిత్రలోనే మాయని మచ్చ అంటూ ఆదేశ పాలకులు మండిపడుతున్నారు. తమ దేశసైన్యం ప్రపంచంలోనే అత్యుత్తమ నైతిక విలువలు పాటించే సైన్యం అని చెప్పుకొచ్చింది. తమ దేశాన్ని ఇలా బ్లాక్‌లిస్ట్‌లో చేర్చడం అనైతికమని, సిగ్గుచేటు అని ఆ దేశం తమ రాయబారిద్వారా సమితికి తమ వాదన వినిపించింది. అయితే యుద్ధంచేయడం భౌగోళిక సరిహద్దులను అతిక్రమించి చొచ్చుకుపోవడం ఒకదేశంపై మరోదేశం దాడిచేసి ఆభూభాగాన్ని ఆక్రమించుకోవడం అంతర్జాతీయ నిబంధనలు, సిద్ధాంతాలకు లోబడి ఉన్నాయా? చిన్నారులు, సామాన్యులపై దమనకాండ నిర్వహిస్తే అది యుద్ధతంత్రం కిందకు వస్తుందాలేక యుద్ధనేరం కిందకు వస్తుందా? అన్న ప్రశ్నలకు ఇజ్రాయిల్‌వద్ద సమాధానాలు లేవు. ఇప్పటికే ఇజ్రాయిల్‌ను యుద్ధనేరాలకు పాల్పడుతోందని అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుసమన్లు జారీచేసింది. ఈ సమన్లను పట్టించుకోని ఇజ్రాయిల్‌పై తాజాగాసమితి నిర్ణయం ఎలాంటిప్రభావం చూపిస్తుందనేందుకు ఇజ్రాయిల్ వాదనకూడా వేరుగాఉంది. సమితి తీసుకున్న ఈనిర్ణయం వల్ల హమాస్ తమ దేశంలోని విద్యాసంస్థలు, ఆసుపత్రులను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుందని ఈ పరిణామానికి కేవలం సమితి సెక్రటరీజనరల్ ఒక్కరే బాధ్యులవుతారని ఘాటుగా స్పందించింది. పాలస్తీనాలోని గాజాస్ట్రిప్ గత ఏడునెలలుగా యుద్ధపరిస్థితులుఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. హమాస్ దాడులకు ప్రతీకారంగా జరిపిన దాడుల్లో 15వేలమందికిపైగా మైనర్లు హతులయ్యారు. గాజాలోకి వచ్చే ప్రపంచ మానవతా సాయం అంతటిని నిలిపివేసింది. రక్షితమంచినీరు, ఆహారం, మందులు, ఇంధనం వంటివి అన్నింటినీ బ్లాక్ చేయడంతో గాజా ప్రజానీకం గజగజలాడిపోయింది. ప్రతి ఐదుగురిలో నలుగురు చిన్నారులు రోజులో ఒక్కపూట కూడాతినలేని పరిస్థితులున్నట్లు అంతర్జాతీయ సంస్థలు సైతంఘోషించాయి. ఈపరిణామాల నేపథ్యంలో ఇజ్రాయిల్‌చేస్తున్నదాడుల వల్ల 20కిపైగా వివాదాస్పద జోన్లలో లెక్కలేనంత మంది చిన్నారులు చనిపోయారని సమితి గుర్తించింది. అయితే ఇజ్రాయిల్‌తోపాటు సమస్యకు మూలకారణమైన హమాస్‌ను కూడా ఐక్యరాజ్యసమితి ఈజాబితాలో ఎందుకు చేర్చలేదన్నది ఇజ్రాయిల్ మిత్రదేశాలవాదన. ప్రపంచదేశాల నుంచి వస్తున్న సూచనలను పరికిస్తే అటు హమాస్, ఇటు ఇజ్రాయిల్ రెండింటినీ కూడా బ్లాక్‌లిస్ట్‌లో చేరిస్తేనేసమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని చెపుతున్నాయి మరోపక్క అగ్రరాజ్యాలు చేస్తున్న శాంతిచర్చలు, యుద్ధ విరమణ ప్రతిపాదనలు ఇప్పటికీ కొలిక్కిరాకపోయినా ఇజ్రాయిల్ కనీసం పాలస్తీనా చిన్నారులపై దాష్టీకాన్ని ముగిస్తే ప్రపంచ దేశాలు హర్షిస్తాయి. పాలస్తీనాను ప్రత్యేక దేశంగాగుర్తించాలన్న కసరత్తుల నుంచే అసలు ఈ వివాదం పుట్టుకువచ్చింది. ఇటీవలే స్పెయిన్, నార్వే, ఐర్లాండ్ దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ ప్రత్యేకహోదాను తొలినుంచి ఇజ్రాయిల్ వ్యతిరేకిస్తూ వస్తోంది. ఇప్పుడు కూడా ఈ మూడుదేశాలు ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు చేసిన ప్రకటనపై ఘాటుగా స్పందించింది. పాలస్తీనాకు ప్రత్యేక దేశంగా గుర్తింపు ఇస్తే ఎప్పటికైనా ఇజ్రాయిల్‌కు ముప్పుగా మారుతుందన్నది ఆదేశంవాదన. ఇలా ఈరెండుదేశాలు శాంతిచర్చలను పక్కనపెట్టి ఎవరికివారు ఒకరిపైఒకరు దాడులకు తెగబడుతున్నాయి. అంతర్జాతీయ సమాజంఈరెండుదేశాల మధ్యకొనసాగుతున్న హింసాకాండను కట్టడిచేయకపోతే భవిష్యత్తులో మరిన్నిదేశాలకు ఇలాంటి ప్రమాదమే ఎదురవుతుంది.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

బంగారంలోని ప్రతి కణానికి విలువ ఉన్నట్లే జీవితంలో ప్రతి క్షణానికి విలువ ఉంటుంది.



జెరిమిటేలర్

# ప్రజావాక్కు



## ప్రయాణాల్లో రాయితీ కల్పించాలి

మెజార్టీ ఉన్నది కదాఅని ప్రజల సంక్షేమం పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో అధికారం చెలాయించవచ్చునని అనుకునే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఈ లోక్‌సభ ఎన్నికలు ఒక గుణపాఠం వంటివి ప్రజలకు కనీస సౌకర్యాలు, వయస్సు ఇతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కల్పించకపోతే ఇలాంటిపరిస్థితి మున్ముందు కూడా పునరావృతం అవుతుంది. ముఖ్యంగా వయోధికులకు 2019 వరకు రైల్వే ప్రయాణంలో రాయితీ ఉండేది కరోనా పేరుతో మరో పేరుతో మోడీ ప్రభుత్వం దీనిని మొత్తం తొలగించినారు. ఈ రాయితీతో వృద్ధాప్యంలో దేశంలోని వివిధ ప్రదేశాలను సందర్శించడానికి దూరంగా ఉన్న తమపిల్లలను చూడటానికి రైలులో ప్రయాణించుటకు ఉపయోగపడేది. రాయితీలు కలిగి ఉన్నామని వయోధికులకు రైళ్లలోతరచుగా ప్రయాణించుటకు చాలాకష్టంగా ఉంటుంది. కనుక అన్ని రవాణారంగాల్లో కూడా వయోధికులకు రాయితీ కల్పించాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## సంక్షేమం అభివృద్ధిపై దృష్టిపెట్టండి

నాయకులపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకుకృషిచేయాలి. ప్రజలకు కావలసినవిముఖ్యంగా ఉపాధి, తాగునీరు, ఆహారం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు ముందుగా పరిస్థితులను అవగాహనచేసుకొని ప్రజలమౌలిక అవసరాలు తీర్చేందుకు నడుంకట్టాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ప్రజలు మౌలిక సౌకర్యాలు గురించి అడుగుతూనే ఉన్నారు. నేడు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తుంది. నిరుద్యోగ సమస్యతో పాటుప్రధానమైనప్రజావసరాలపై దృష్టికేంద్రీకరించాలి. గత ప్రభుత్వంలో ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువుల ధరలను దించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

- తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## సంక్షేమ హాస్టల్‌లో వసతులు కల్పించాలి

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బిసివికలాంగుల సంక్షేమ హాస్టళ్లలో విద్యఅభివృద్ధి కోసంవారికి వసతి కల్పించడం కోసం ప్రతి హాస్టల్‌లో తగిన వసతులు కల్పించాలి. ప్రతి హాస్ట ప్రతిహాస్టల్‌లో ఉదయం సాయంత్రం విద్యార్థులకు ట్యూషన్ క్లాసులు ప్రారంభించాలి.

-కె.నాగరాజు, కర్నూలు

## తక్కువ ధరకు సప్లయి చేయాలి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధ బీభత్సంలోను ఒక మానవీయ పని జరిగింది. అదే నల్లసముద్రంమీదుగా 72 అభివృద్ధిచెందుతున్న దేశాలకు తిండి గింజలు అందించే పని. ఇది ఐక్యరాజ్యసమితి ప్రోత్సాహంతో టర్కీ మధ్యవర్తిత్వంతో జరిగిన మానవీయ సహాయంఇది. ఇందుకు ఉక్రెయిన్ ఒక కారణంకావొచ్చు. ఎందుకంటే ఉక్రెయిన్ ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే 1/5వ వంతు జొన్నలు 1/5వ గోధుమలు నూనె గింజలను ఉత్పత్తి చేస్తుంది. ఎందుకంటే తమ మొత్తం భూభాగంలో 80 శాతం నల్లరేగటి భూములను కలిగి ఉండి పంటలు పండించడానికి అనువుగా ఉంది. కావున ఆఫ్రికా ఖండ దేశాలు తన తిండి గింజల కోసం ఎక్కువగా ఉక్రెయిన్‌పైనే ఆధారపడేవి అంత ఎక్కువ నాణ్యమైన పంటలు అది పండించేది కాబట్టి రష్యా ఒక సంవత్సరం పాటు ఈఒప్పందంలో ఉండి కావాలని బయటికి వచ్చి మేము తక్కువధరకు సప్లై చేస్తాం అని చెబుతుంది.

-భారత అవినాష్, జనగామ్

## రసాయనాలు మితిమీరితే ముప్పు!

దేశంలోనే అత్యధికంగా పెస్టిసైడ్స్‌ను వినియోగిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణనాలుగో స్థానంలో ఉండటం పట్ల పర్యావరణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు క్రిమిసంహారకాలను మితిమీరిన స్థాయిలో ఉపయోగిస్తున్నారని వారు చెప్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సాగు విస్తీర్ణం ఊహించని స్థాయిలో గణనీయంగా పెరిగినట్టు స్పష్టమవుతోంది. అయితే ఫార్మర్స్ ఎవరి సలహాలు పాటించకుండా పంట పొలాలకు మందులు కొడుతున్నారు. సహజసిద్ధంగా లభించే ఎరువులను వినియోగించకుండా రసాయనాల వైపే మొగ్గు చూపుతున్నట్టు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

–కె.బాపురావు, హైదరాబాద్

## ప్రాణాలు తీస్తున్న ప్లేజోన్లు

ప్రాణంపోయాల్సిన ఆస్పత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిది మంది చిన్నారులు సహా 28మంది బూడిద కుప్పగామారడం, డిఎన్ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం బాధాకరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆస్పత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు ఘటనలు యావత్ దేశాన్ని కలచివేశాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పేదరికానికి అడ్డుకట్టలో పాలకుల వైఫల్యాలు


**ఎస్.రామ కిష్టయ్య**

హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహ వసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లుకాదు. వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ ఆ గడువు పూర్తయ్యేనాటికి కూడా ప్రపంచజనాభాలో ఆరుశాతం మంది అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువనే ఉంటారని2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధికార్యక్రమాలు ప్రయోజనాలు పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడంలేదు. కొందరి గుప్పిట్లోనే సంపద, దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం పేరిట ప్రపంచబ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం18యేళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనుకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సానుకూలంగా పెరిగేట్లు చేయడం తొలి లక్ష్యం. వయసు లింగం, వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్లమంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగావేదిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమికొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి వెలివేతల నుంచి బాధా సర్పదుష్టులనూ విముక్తికలిగించి అందరి భాగస్వామ్యంలో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపడుతున్నారు. సర్వత్రాపెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం నీతి ఆయోగ్, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు, పంటలు విరగపండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులుదుర్భరం. విద్య, వైద్యం, ఇతరసేవలూ సరిగ్గా అందడంలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా ఏళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతిపౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలోఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరువాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీసఆదాయ పథకం ఎంతో కొంత ఆసరా ఇస్తుంది. అలాగే పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతోముఖ్యం. ●

# మహిళా సాధికారత లింగసమానత్వంతోనే సాధ్యం

**దుంగ జయరామ్**

రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పురుషులతోపాటు స్త్రీలకు సమాన అవకాశాలు ఉన్నప్పుడు మరింత సాధికారిత కలిగి ఉంటారని చెప్పవచ్చు. మహిళలు తమ సొంత జీవితాలపై అధికారాన్ని, నియంత్రణ పొందే వ్యూహాత్మక ఎంపికలు చేసే సామర్థ్యాన్ని పొందితే సాధికారితకు దగ్గరవుతారు. మహిళా సాధికారత, లింగ సమానత్వం ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. మహిళా సాధికారత కోసం లింగ సమానత్వాన్ని సాధించాలి. అదే సమయంలో లింగ సమానత్వంకోసం మహిళల సాధికారత అవసరం. అందువలన ఈ రెండింటినీ వేర్వేరుగా చూడలేదు. మనదేశ జనాభాలో 50శాతం మహిళలున్నారు. మహిళా సాధికారత ప్రాముఖ్యత సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలకు విస్తరించింది. మొత్తం మీద, దేశం సమగ్ర అభివృద్ధికి, పురోగతికి లింగ సమానత్వం మహిళా సాధికారతను ప్రోత్సహించడం చాలా ముఖ్యం. జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2023 ప్రకారంలింగ సమానత్వంలో మనదేశం 146 దేశాలలో 127వ స్థానంలో ఉంది. దేశంలో కేవలం 14.94 శాతం మహిళలు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. భారత ఎన్నికల సంఘం అధికారిక డేటా ప్రకారం డిసెంబర్ 2023 నాటికి దేశం మొత్తం మీద రాష్ట్రాల శాసనసభలలో మొత్తం సగటు మహిళా ప్రాతినిధ్యం కేవలం 13.9శాతం మాత్రమే. ఏప్రిల్ 2023 నుండి పంచాయతీకి ఎన్నికైన ప్రతినిధులలో దాదాపు46.94శాతంమంది మహిళలున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఐదు ప్రకారం లింగనిష్పత్తి వెయ్యి మంది పురుషులకు 1020 మంది స్త్రీలున్నారు. 15 నుండి 49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 18.7 శాతం తక్కువ బరువుతోను, 21.2 శాతం మహిళలు ఎత్తుకు తగిన బరువు లేమితో ఉన్నారు. 53 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పురుషుల అక్షరాస్యత 84.7శాతంతో పోలిస్తే స్త్రీలలో 70.3 శాతం ఉంది. 20 నుండి 24 సంవత్సరాల వయస్సుగల స్త్రీలలో 23.3 శాతం మందికి 18 సంవత్సరాల కంటే ముందే వివాహం అయింది. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల బులెటిన్ ప్రకారం 2018–20 కాలానికి ప్రతి లక్ష సజీవ జననాలకు ప్రసూతి మరణాల రేటు 97గా ఉంది. అంతర్జాతీయ సంస్థ ప్రకారం 81.8 శాతం మహిళల ఉపాధి అనధికారిక ఆర్థిక వ్యవస్థలో కేంద్రీకృతమైఉంది. భారత దేశంలోని చాలా మంది మహిళా కార్మికులు అధిక వేతనంతో కూడిన ఉద్యోగాల్లోకి రాలేకపోతున్నారని ఈ నివేదిక తెలిపింది. ప్రాచీన భారతదేశంలో మహిళలు అన్ని విభాగాలలో పురుషులతో సమాన హోదా అనుభవించారు. మహిళా సమూహాలన్నీ ఒక్కటిగా కలిసి మథుర అత్యాచార కేసును జాతీయ స్థాయిలోనే మొట్టమొదటి అంశంగా ముందుకు తెచ్చాయి.





మథుర పోలీసు స్టేషన్‌లో బాలికపై అత్యాచారం చేసిన పోలీసులను ముద్దాయిలుగా నిలబెట్టడంలో విస్తృతమైన నిరసనోద్యమాలను 1979–80 సంవత్సరాలలో చేపట్టారు. ఈ నిరసనలు జాతీయ స్థాయిలో బహుళవ్యాప్తి చెందాయి. దీనితో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఇది నేర విచారణ స్మృతి, భారత శిక్షాస్మృతిలో గల సాక్ష్య చట్టానికి సవరణలు చేయడానికి దారితీసింది. నేటి భారతీయ మహిళలు విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతీ, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాల్లో పాల్గొంటున్నారు. సుమారు పదిహేనేళ్ల పాటు భారతదేశపు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ప్రపంచంలో ప్రధాన మంత్రిగా ఎక్కువ కాలం పనిచేసిన మహిళగా ప్రసిద్ధి పొందారు. మహిళలు దేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ సభాపతి, ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నత పదవులను అలంకరించారు. ప్రస్తుత రాష్ట్రపతి ఒక మహిళ కావడం దేశానికి ఎంతో గర్వకారణమని చెప్పొచ్చు. దేశంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత పొందడానికి సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రాజకీయ అంశాలతో కూడిన సవాళ్లు ఉన్నాయి. చట్ట సభలలో మహిళలకు అవకాశం కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ ఆచరణ కావడం లేదు. కొన్ని ప్రాంతాలలో మహిళలు రాజకీయ పదవులలో ఉన్నప్పటికీ వాళ్ల భర్తలే ప్రతినిధులుగా అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఇది బహిరంగ రహస్యమే. గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలకు సామాజిక సాంస్కృతిక నిబంధనలతో వివక్షత ఉంది. మహిళలు ఇంటి పనులకే పరిమితం అవుతున్నారు. ఆర్థిక బాధ్యతలు, బయటపని మగవారికి మాత్రమే పరిగణించబడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల అక్షరాస్యత రేటు తక్కువగానే ఉంది. గృహ హింస, అత్యాచారం, మహిళా అక్రమ రవాణా, బలవంతపు వ్యభిచారం, పరువు హత్యలు, కార్యాలయంలో లైంగిక వేధింపులు మొదలైనవి సవాళ్లుగానే నిలుస్తాయి. ఆర్థిక రంగంలో కూడా మహిళలు పక్షపాతానికి, వివక్షతకు గురవుతున్నారు. ఉపాధి కల్పించేవారు పిల్లల పెంపకం, ఇతర గృహ బాధ్యతల కారణంగా మహిళలపై తక్కువ విశ్వసనీయత కలిగి ఉన్నారు. కొన్ని ప్రైవేట్ సంస్థలలో గ్లాస్ సీలింగ్ ఎఫెక్ట్ ఉంది. అంటే పదోన్నోతులలో స్త్రీలను కావాలనే వెనుకకు నెట్టుతున్నారు. భారత రాజ్యాగంలో ఆర్టికల్స్ 14, 15(1), 15(3), 16, 21, 23 మహిళా సాధికారతకు మద్దతు ఇస్తున్నాయి. ఇంకా రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించాలి. తక్షణమే ఈ చట్టాన్ని అమల్లోకి తేవాలి. మహిళలకు బదులుగా వాళ్ల భర్తలు అధికార దుర్వినియోగాన్ని ఆపాలి. దీనికోసం మహిళలే ముందుకు రావాలి. విద్యతో మహిళా సాధికారత పెరుగుతుంది. అందువలన మహిళలకు విద్యావకాశాల ప్రాప్యతను పెంచాలి. ఇప్పటికే ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంద్వారా లింగ ఆధారిత హింసను తగ్గించవచ్చు. మహిళలకు మార్కెట్ నైపుణ్యాలను అందించాలి. మహిళా సాధికారత దేశం సమగ్ర అభివృద్ధికి అవసరం. విక్షిత్ భారత్ 2047వైపు అడుగులు వేస్తున్నప్పుడు ప్రతీ స్త్రీ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉన్న సమాజాన్ని పెంపొందించడంలో ప్రభుత్వం, పౌర సంఘాలు, వ్యక్తులు, తమ సమిష్టి కృషిని అందించాలి. ●

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
: fb.com/vaartha
10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 10+4 వెల: 6.50
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్

**నరేంద్ర మోడీ** వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేసి సరికొత్త రికార్డు సృష్టించారు. గతంలో నెహ్రూ, ఇందిరల కంటే ఎక్కువ కాలం ప్రధానిగా కూడా ఆయనదే రికార్డు. సీనియర్ మంత్రులను కొనసాగిస్తూ, వివిధ రాష్ట్రాలనుంచి సమతూకంతో మంత్రులను తీసుకొనడం మోడీ రాజకీయ పరిణతికి నిదర్శనం. మొదటి ప్రమాణ కార్యక్రమం తరహాలో ఇతర దేశాధి నేతలు పలువురిని రప్పించడం ఈ పర్యాయం మరో విశేషం. దేశంలోని అధికశాతం రాష్ట్రాలలో బిజెపిని అధికారంలోకి తెచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. తెలుగుదేశం, జనసేన, జెడియు చేరడంతో ఎన్డీయే మరింత బలోపేతమైంది. అలాగే ఒడిశా అదనంగా బిజెపి ఖాతాలోకి వచ్చింది.

# మోడీ 3.0 సర్కార్

## వరుసగా మూడోసారి మోడీ ప్రధాని పదవీస్వీకారం



ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణం చేస్తున్న నరేంద్ర మోడీ



ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రపతి ముర్ముకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

### రాష్ట్రపతి భవన్‌లో వైభవంగా జరిగిన మంత్రుల ప్రమాణ కార్యక్రమం

### రాజ్‌నాథ్, అమిత్ షా, గడ్కరీ సహా 72 మంది మంత్రుల ప్రమాణం

### 30 మంది కేబినెట్, 36 మంది సహాయ మంత్రులు

### ఒబిసిలకు 27, మైనార్టీలకు 5 బెర్త్‌లు

### మంత్రులతో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము


### ఆరు దేశాల అధినేతలు రాక



ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన పలు దేశాధినేతలు

**న్యూఢిల్లీ,జూన్ 9:** భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీప్రమాణస్వీకారంచేసారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి 7.15 గంటలకు మోడీచేత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రమాణం చేయించారు. 2014లో మోడీ తొలిసారి ప్రధాన మంత్రి బాధ్యతలుచేపట్టి 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీప్రధానిగా పగ్గాలుచేపట్టారు. నరేంద్ర దామోదరదాస్‌మోడీ అనేనేను అంటూ ప్రమాణస్వీకారంచేసిన తర్వాత గజిట్‌లో సంతకం చేసి రాష్ట్రపతికి

>>7



కిషన్‌రెడ్డి | బండి సంజయ్ | రామ్మోహన్‌నాయుడు | పెమ్మసాని చంద్రశేఖర్ | శ్రీనివాస్ వర్మ

## ఎపికి ముగ్గురు, తెలంగాణకు ఇద్దరు

**న్యూఢిల్లీ, జూన్ 9:** మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టిన నరేంద్రమోడీ కేబినెట్‌లో ఈసారి రెండు తెలుగురాష్ట్రాలకు సముచిత ప్రాధాన్యం లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో మూడు మంత్రిపదవులు కేటాయించారు. ఒకరు కేబినెట్‌మంత్రికాగా ఇద్దరు సహాయ మంత్రులుగా ప్రమాణంచేసారు. అలాగే తెలంగాణ రాష్ట్రంనుంచి గత కేబినెట్‌లోపనిచేసిన సీనియర్ నేత గంగాపురం కిషన్‌రెడ్డికి కేబినెట్ హోదా రాగా కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు సహాయ మంత్రిపదవి లభించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యునిగా గెలిచిన కింజరాపు రామ్మోహననాయుడికి కేబినెట్‌మంత్రిపదవి లభించింది.

>>7



ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని, కేంద్ర మంత్రులు

## 8274 రోజులు+మోడీ

### తొలి ప్రధాని నెహ్రూ కంటే ఎక్కువ రోజులు పదవిలో..

**న్యూఢిల్లీ, జూన్ 9:** స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన పార్లమెంటులో ఎన్నికైన ప్రధానులందరికంటే ప్రస్తుత ప్రధాని ఎక్కువ రోజులుపనిచేసి రికార్డుసాధించారు. మొత్తం 8274 రోజులకుపైగా ప్రధాని నరేంద్రమోడీ ప్రధానిగా కొనసాగారు. దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ మూడు పర్యాయాలు ప్రధానిగా కొనసాగినా 6130 రోజులు మాత్రమే పనిచేసారు. మొదటిప్రధానిరికార్డునుసైతం ప్రస్తుత హ్యాట్రిక్ ప్రధాని మోడీ అధిగమించారు. అలాగే స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 5829 రోజులు పనిచేస్తే,దివంగత మాజీ ప్రధాని భారతరత్న పురస్కార గ్రహీత అటల్‌బిహారి వాజ్‌పేయి 2272 రోజులుపనిచేసారు. అలాగే మొరార్జీ దేశాయి కూడా 2511 రోజులు పనిచేసినట్లు పార్లమెంటు చరిత్ర

>>7

## జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో 2.5 లక్షల మందికి అర్హత

### గణనీయంగా పెరిగిన కటాఫ్ మార్కులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్9:** జెఈఈ(జాయింట్‌ఎంట్రన్స్ ఎగ్జామినేసన్) అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి) మద్రాస్ ఆదివారం ఉదయం ఫలితాలను ప్రకటించింది. జనరల్ కేటిగిరీ అభ్యర్థులకు కనీసం కటాఫ్ 93.2 పర్సంటైల్‌గా ఉంది. కాగా,కటాఫ్ పర్సంటైల్ 2023లో 90.7,2022లో 88.4గా ఉండగాఈసారి అంతకంటే ఎక్కువగా ఉంది. ఐఐటి ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లహోటీ 360 మార్కులకు 355 సాధించి సిఆర్‌ఎల్(కామన్ ర్యాంక్ లిస్ట్) టాపర్‌గా నిలిచాడు. ఇక ఐఐటీ బాంబే జోన్‌కు చెందిన ద్విజా ధర్మేశ్ కుమార్ పటేల్ 360 మార్కులకు 332 సాధించి సిఆర్‌ఎల్-7తో టాప్ మహిళా ర్యాంకర్‌గా నిలిచింది. ఈ మేరకు కామన్ ర్యాంక్ లిస్ట్,కేటగిరీ ర్యాంకుల జాబితాను ఐఐటీ మద్రాస్ విడుదల చేసింది. ఆదిత్య 346 మార్కులు, సందేశ్ 338 మార్కులు, కేడియా 337 మార్కులు, కుషాల్ కుమార్ 334

>>7



## ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రం రికార్డు

### రూ.10,355.18 కోట్ల చెల్లింపులు

### మూడు రోజుల్లోనే వివరాలు వెల్లడి: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్9:** ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం కొత్త రికార్డు నెలకొల్పిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లోనే రైతులకు డబ్బులు చెల్లించిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 8,35,109 మంది రైతులకు రూ.10,355.18 కోట్ల చెల్లింపులు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈమేరకు ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు కూడా ముందుగా ప్రారంభించింది. గతంలో ఏప్రిల్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేవి,ఈసారి దాదాపు రెండు వారాలు ముందుగా మార్చి 25వ తేదీ నుంచే కొనుగోళ్లు ప్రారంభించింది. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈసారి 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచింది. వీటిలో 6,345 కేంద్రాల్లో కొనుగోలు జరిగాయని పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 47.07లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయిందని, మరో పది రోజుల పాటు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే అవకాశం ఉందని,సివిల్ సప్లయిస్ విభాగం అంచనా వేస్తోందన్నారు. ఆలస్యంగా పంటలు వేసిన రైతులకు ఇబ్బంది తలెత్తకుండా... ఈనెలాఖరు వరకు అవసరమైన చోట్ల కేంద్రాలు తెరిచి ఉంచాలని అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది దాదాపు 75.40లక్షల మెట్రిక్ టన్నుల వద్ద కొనుగోళ్లు జరుగుతాయని సివిల్ సప్లయిస్ విభాగం మొదట్లో అంచనా వేసింది. కానీ మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువ రేటు రావటం, ప్రైవేటు వ్యాపారులు పోటీ పడి మంచి ధరకు కొనుగోలు చేయటంతో కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా తగ్గిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈసారి సివిల్ సప్లయిస్

>>7



## వచ్చే నెల బడ్జెట్ అసెంబ్లీ

### ఆదాయ ఆర్జిత శాఖలపై ఆర్థిక శాఖ మరింత దృష్టి

### ఈ నెలాఖరులోనే కేంద్ర బడ్జెట్ సమావేశాలు

### కేంద్ర కేటాయింపుల కోసం ఎదురు చూపులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** కేంద్రంలో ఏర్పడుతున్న కొత్త ప్రభుత్వం జూన్ చివరి వారంలో పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.అందులో రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు,నిధులు పరిశీలించే అవకాశం కలుగనుంది. ఆ తర్వాతే పూర్తి స్థాయి బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. జూలై రెండు లేదా మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలనే యోచనలో రేవంత్ ఉన్నట్లు సమాచారం. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్-ఆన్ అకౌంట్ మొత్తంవ్యయం 2,75,891 కోట్ల రూపాయలు, రెవెన్యూ వ్యయం 2,01,178 కోట్లరూపాయలు,మూలధన వ్యయం29,669మ కోట్ల రూపాయలుగా డిప్యూటీ సిఎం,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రతిపాదించారు. 2023-24 సంవత్సరానికి చేసిన మొత్తం అంచనా వ్యయం 2,24,625 కోట్ల రూపాయలు,ఇందులో రెవెన్యూ వ్యయం 1,69,141 కోట్ల రూపాయలు కాగా మూలధన వ్యయం 24,178 కోట్ల రూపాయలు, సవరించిన అంచనాల ప్రకారం రెవెన్యూ ఖాతాలో మిగులు 9,031 కోట్ల రూపాయలు,ద్రవ్యలోటు 33,786 కోట్ల రూపాయలు ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కట ప్రకారం 2,04,523 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. రెవెన్యూ మిగులు 5,944కోట్లరూపాయలు,ద్రవ్యలోటు 32,557 కోట్ల రూపాయలు,య జూలైలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రతిపాదించనున్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌లో,వివిధ రంగాలవారిగా కేటాయింపులు జరిగినప్పుడే,మన రాష్ట్రానికి ఎంత మేరకు ఆ నిధులలో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాతనే రాష్ట్రంలో కూడా పూర్తి స్థాయి బడ్జెట్‌ను పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఓటాన్ అకౌంట్ గడువు జూలై నెలాఖరుతో పూర్తి కానుంది. ఈలోగా పూర్తి స్థాయి బడ్జెట్‌కు సర్కార్ ఆమోదం పొందాల్సి ఉంది. శాఖలవారీగా త్వరలోనే బడ్జెట్ కసరత్తును ఆర్థిక శాఖ చేపట్టనుంది.అయితే ఇటీవల ఆదాయఆర్జిత శాఖల (ఎక్సైజ్,వాణిజ్య పన్నులు,రవాణా,పరిశ్రమలు,గనులు తదితర)లతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఇటీవల సమావేశం అయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక

>>7

## కాశ్మీర్‌లో బస్సుపై కాల్పులు

### 9 మంది దుర్మరణం

### 33 మందికిపైగా గాయాలు

**శ్రీనగర్, జూన్ 9:** జమ్ముకాశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. యాత్రీకుల బస్సుపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తొమ్మిది మంది యాత్రీకులు ప్రాణాలు కోల్పోయారు. 33 మందికిపైగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాత్రీకులు వైష్ణోదేవి ఆలయానికి వెళుతుండగా రియాసీ జిల్లాలో ఈఘటన జరిగింది.

>>7



6లో

ఆదివారం ఫిల్మ్‌సిటీలో రామోజీ అంతిమయాత్ర దృశ్యం

## రామోజీరావుకు కన్నీటి వీడ్కోలు

**అశేష అభిమానుల అశ్రుతర్పణం మధ్య అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**స్వయంగా పాడెమోసి రామోజీకి శ్రద్ధాంజలి ఘటించిన చంద్రబాబు**



పాడె మోసిన టిడిపి అధినేత చంద్రబాబు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటల రాజేందర్?



**హైదరాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపినేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డికి మరోసారి కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ భావిస్తున్న తరుణంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర అధ్యక్ష పదవికి కొత్తవారికి ఎంపిక చేయాలని అధిష్ఠాన పెద్దలు భావిస్తున్నారు. కేంద్ర మంత్రిగా ఉంటూ రాష్ట్ర బాధ్యతలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారుతుందని పార్టీ అధిష్టానం భావిస్తుంది. ఈ క్రమంలో పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నట్లు సమాచారం. గతంలో రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన బండి సంజయ్ సైతం కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కింది. ఈ క్రమంలో రాష్ట్ర అధ్యక్ష పదవికి ఈటల రాజేందర్‌కు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఆయన గతంలో రాష్ట్రలో మంత్రిగా పనిచేశారు. పైగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, బిసి నేత, పైగా ఆయన బిజెపి

>>7

# రామోజీకి కన్నీటి వీడ్కోలు

**అశేష అభిమానుల అశ్రుతర్పణం మధ్య అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**కిషన్‌రెడ్డి, చంద్రబాబు, జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు తుమ్మల, జూపల్లి, సీతక్క, గిరీష్‌సంఘీసహా పలువురు ప్రముఖులు హాజరు**

**స్వయంగా పాడె మోసి రామోజీకి శ్రద్ధాంజలి ఘటించిన చంద్రబాబు**



ఫిల్మ్‌సిటీలో రామోజీరావు పార్థివదేహానికి అంత్యక్రియల దృశ్యం



అంత్యక్రియల వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్) జూన్ 9, ప్రభాతవార్త:** రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర ముగిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన యాత్ర.. ఆయన ముందే సిద్ధం చేసుకున్న స్మారక కట్టడం వరకు కొనసాగింది. అక్షర యోధుడికి కడసారి వీడ్కోలు పలికేందుకు వివిధ పార్టీలకు చెందిన నేతలు, రామోజీ గ్రూపు సంస్థల ఉద్యోగులు, ప్రజలు తరలివచ్చారు. రామోజీరావు పార్థివదేహం వద్ద కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఫిల్మ్‌సిటీలోని రామోజీ గ్రూపు కార్యాలయాల మీదుగా స్మారక కట్టడం వరకు అంతిమయాత్ర సాగింది.

### అంతిమయాత్రలో కుటుంబసభ్యులు

అంతిమయాత్ర వాహనంపై కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్.కిరణ్, కోడళ్లు శైలజాకిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహన, మనవడు సుజయ్, కుటుంబసభ్యులు ఉన్నారు. వీరితోపాటు సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీమంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితరులు వాహనంపై ఉన్నారు.

### రామోజీరావు పాడె మోసిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర స్మృతివనం వద్దకు చేరుకుంది. ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. రామోజీ గ్రూపు సంస్థల కార్యాల యాల మీదుగా స్మారక కట్టడానికి చేరింది. అంత్యక్రియలకు టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. స్మృతివనం వద్ద నివాళులర్పించిన అనంతరం రామోజీరావు పాడె మోశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, సినీ ప్రముఖులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### అధికార లాంఛనాలతో రామోజీ అంత్యక్రియలు

అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికార లాంఛనాలతో పూర్తి చేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి.

### అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రముఖులు

అంత్యక్రియల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు బిజెపి ఎంపిలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. కేంద్ర మాజీమంత్రి సుజనాచౌదరి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామ కృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఇద్దరు తెలంగాణ ఎంపిలకు కేబినెట్‌లో చోటు

## కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ రాజకీయ ప్రస్థానం ఇదే





కేంద్రమంత్రులుగా ప్రమాణం స్వీకారం చేస్తున్న జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి వర్గంలోకి తెలంగాణ నుంచి ఇద్దరికి చోటు దక్కింది. బిజెపి ఎంపిలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు అవకాశం దక్కింది. ఆదివారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్రమోడితోపాటు వీరు ప్రమాణ స్వీకారం చేశారు. లోకసభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్‌లకు అవకాశం దక్కింది. ఢిల్లీలో వారిద్దరూ ఒకే కారులో నరేంద్రమోడీ నివాసానికి వెళ్లి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

### కిషన్‌రెడ్డి..

కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డికి మరోసారి అవకాశం దక్కింది. అంకితభావంతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే మాటలకు కిషన్‌రెడ్డి నిదర్శనం. 2019 జరిగిని ఎన్నికల్లో ఎంపిగా ఎన్నికయ్యారు. అంతకు ముందు మూడు సార్లు ఎమ్మెల్యేగా, బిజెపి పక్ష నేతగా తెలంగాణ, ఏపిలలో పనిచేశారు. రంగారెడ్డి జిల్లాలో 1960లో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మిం చారు. తండ్రి దివంగత గంగాపురం స్వామిరెడ్డి, తల్లి దివంగత ఆండాళమ్మ. కిషన్‌రెడ్డి కుటుంబం గురించి చెప్పాల్సి వస్తే కావ్యారెడ్డిని వివాహం చేసుకున్నారు. ఆమె గృహిణిగానే ఉంటూనే రాజకీయ ప్రయాణంలో చేదోడు వాదోడుగా ఉంటున్నారు. కూతరు వైష్ణవి, కుమారుడు తన్మయ్ ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. బిజెపిలో యువమోర్చా నాయకుడిగా కిషన్‌రెడ్డి తన జీవితాన్ని ప్రారంభించారు. 1980లో బిజెపి ఏర్పాటు అయినప్పటికై నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. 2002ఓ బిజెపి యువమోర్చా జాతీయ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 2004లో బిజెపి తరుపున హిమాయత్‌నగర్ నుంచి మొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2019లో సికింద్రాబాద్ ఎంపిగ ఎన్నికయ్యారు. 2019 మే నుంచి 2021 జూలై వరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగారు. 2021 జూలై నుంచి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రిగా, 2023 జూలై నుంచి నాలుగోసారి బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఐక్యరాజ్యసమితి ద్వారా బెస్ట్ చైల్డ్ ఫ్రెండ్లీ లెజిస్లేటర్ 2004-2009 ఏపి అవార్డు, అమెరికాలోని మేరీలాండ్ ఇండియా బిజినెసన టేబుల్ ద్వారా 2009 సంవత్సరానికి ఔట్ స్టాండింగ్ యూత్ లీడర్ షిప్ అవార్డు, బల్గేరి యా రాజధాని సోఫియాలో జరిగిన కార్యక్రమంలో ప్రపంచశాంతికి చేసిన కృషికి బల్గేరియర్ కమాండోల ద్వారా మెడల్ తీసుకు న్నారు.

### బండి సంజయ్‌కుమార్..

బాల్యం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో స్వయం సేవకుడిగా ఉన్న బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కింది. తండ్రి దివంగత బండి నర్సయ్య, తల్లి శంకుతల, అక్క శైలజ, అన్నట్లు శ్రవణ్, సంపత్‌లు ఉన్నారు. భార్య అపర్ణ ఎస్‌బిఐలో ఉద్యోగి, పిల్లలు సాయి భగీరథ్, సాయి సుముఖ్‌లు, ప్రస్తుతం బండి సంజయ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. బాల్యం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్‌లో చేరారు. ఎబివిపి పట్టణ కన్వీనర్, పట్టణ ఉపాధ్యక్షునిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. బిజెపి జాతీయ కార్యాలయం ఢిల్లీలో ఎన్నికల ప్రచార ఇంచార్జ్‌గా ఉన్నారు. 2019లో ఓబిసి వెల్ఫేర్ పార్లమెంటు కమిటీ సభ్యుడిగా, అర్బన్ డెవలప్‌మెంట్ పార్లమెంటు సభ్యుడిగా, టుబాకో బోర్డు సభ్యుడిగా, మైనార్టీ అఫైర్స్ స్టేట్ లెవల్ కమిటీ సభ్యులు నియామయం అన్నారు. 2020లో ఎయిమ్స్ బీబీనగర్ బోర్డు సభ్యులుగా, తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. 2023 జాతీయ ప్రధాన కార్యదర్శి నియామకం అయ్యారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో 89000ఓట్లు సాధించారు. 2024లో జాతీయ కిషన్ మోర్చా ఇంచార్జ్‌గా నియామకం అయ్యారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి, టిఆర్ఎస్ కంచుకోటను బద్దలు కొట్టి 96వేల ఓట్లతో ఘనవిజయం సాధించగా, 2024 పార్లమెంటు ఎన్నికల్లో 2.25లక్షల ఓట్ల మెజారిటీ గెలుపొందారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చే లక్ష్యంతో గ్లోబల్ రంగంలో ఏఐ వృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 200 ఎకరాల్లో స్పెషల్ పార్కు ఏర్పా టు చేయబోతున్నట్లు వెల్లడించారు. అమెరికాలోని అట్లాంటాలో జరిగిన ఆటా బిజినెస్ సెమినార్‌లో పాల్గొని ప్రసంగించారు. స్థిరమైన ఐటి, పరిశ్ర మల అభివృద్ధికి బలమైన సంస్కృతిని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఆవిష్కరణలను ప్రోత్సా హించడం, పరిశ్రమల సాధికారత, వ్యవస్థాపకతను పెంపొందించడం, శ్రామిక శక్తి నైపుణ్యాలను పెంపొందించే విధానాలను ప్రోత్సాహించడం ద్వారా సమృద్ధిగా ఉపాధి అవకాశాలను సృష్టించడం జరుగుతుందన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణ చేయనున్నామన్నారు. సెమీకండక్టర్‌లపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, సెమీ కండక్టర్ స్థలంలో ఏర్పాటు చేయడానికి ఒక్క కంపెనీ కూడా ముందుకు రాలేదని, దానిపై పనిచేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలలో సమ్మిళిత అభివృద్ధిని నిర్ధారించడానికి విద్య, ఆరోగ్య, మౌలిక సదుపాయాలకు సంబంధించిన మెరుగైన ప్రభుత్వ విధానాలు రూపొందిస్తు న్నామన్నారు. హైదరాబాద్ సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు వికేంద్రీకృత వృద్ధి, పారిశ్రా మిక విధానం రూపొందిస్తున్నామన్నారు. మధ్య, చిన్న స్థాయి కంపెనీలకు వర్గీకరణపరంగా మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ యేడాది సెప్టెం బరులో గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహిస్తున్నా మని, అమెరికన్ భారతీయులను ఆహ్వానిస్తు న్నామ న్నారు. తెలంగాణ గ్రామీణ అభివృద్ధి పథంలో వ్యాపార వేత్తలు పాల్గొని ఆహ్వానిం చామన్నారు.

# పెబ్బేరులో సాధువులపై దూసుకెళ్లిన డిసిఎం

## ముగ్గురు మృతి

**పెబ్బేరు, జూన్ 9, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెబ్బేరులో ఆదివారం ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. నడుచుకుంటూ వెళుతున్న సాధువుల పైకి అదుపుతప్పిన డీసీఎం దూసుకెళ్లింది. ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సాధువులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుజరాత్‌కు చెందిన సాధువులు పెబ్బేరు నుంచి కర్నూలు వైపు నడుచుకుంటూ వెళ్తుండగా వేగంగా వచ్చిన డీసీఎం అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు సాధువులు అక్కడికక్కడే మృతి చెందగా మరొరు చికిత్స పొందుతూ మృతి చెందారు. సమా చారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని మృతదేహాలను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పలువురి హృదయాలను కలిచివేసింది.

**ఐఐటి జెఇఇ అడ్వాన్స్‌డ్ 2024లో**

# డా.కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థికి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వ ర్యాంకు



**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** జెఇఇ అడ్వాన్స్‌డ్ 2024 పోటీ పరీక్షల ఫలితాలలో డా. కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో 5, 55 ర్యాంకులు సాధించారు. పుట్టి కుషల్ కుమార్ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వ ర్యాంకు, సతివాడ జ్యోతిరాదిత్య 55వ ర్యాంకులు సాధించారు. అంతేకాకుండా మొదటి 100 లోపు వివిధ కేటగిరిలలో 3, 5, 9, 12, 17, 26, 28,45, 55, 55, 64, 88, వంటి ర్యాంకులు 12 సాధించడం గమ నార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీవిద్యార్థులకు వారి తల్లి దండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

**ఐఐటి జెఇఇ అడ్వాన్స్ 2024 ఓపెన్ కేటగిరిలో**

# 10లోపు 5 ఆలిండియా ర్యాంకులు శ్రీచైతన్యవే




**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** విడుదలైన ఐఐటి జెఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలలో ఆలిండియా మొదటి ర్యాంక్‌తో పాటు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 4,5,6,9,10,12,14 ర్యాంకులతో శ్రీ చైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, మొత్తం ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంలో దూసుకెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంకు రాఘవశర్మ (242053073) ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 4వ ర్యాంకు రిథమ్ కేడియా(247025176), పుట్టి కుశాల్ కుమార్ 5వ ర్యాంకు (246150349), రాజదీప్‌మిశ్ర 6వ ర్యాంకు (241016176), ధృవిన్ హేమంత్ దోషి 9వ ర్యాంకు (241106162), అల్లడబోయిన ఎస్ఎస్‌డిబి సద్దివక్ సుహాన్ 10వ ర్యాంకు (246119101) సాధించారు. ఓపెన్ కేటగిరిలో 10లోపు 5 ర్యాంకులతోపాటు 100లోపు 30 ర్యాంకులు, 1000 లోపు 202 ర్యాంకుల, వివిధ కేటగిరిల్లో 100 లోపు 146, 1000లోపు 721 ర్యాంకుల, మొత్తం అర్హత సాధించిన విద్యార్థుల 3,728 శ్రీచైతన్య విద్యార్థులే. ఈసారి ఐఐటిల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలో అత్యధిక శాతం శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకాడమిక్ డైరక్టర్ సుష్మా మాట్లాడుతూ.. దేశంలోనిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ... అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్, ఇంట ర్నల్ ఎగ్జామ్స్, ర్యాకింగ్ సిస్టం ఇతంటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ఐఐటి ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు. 30యేళ్లలో శ్రీచైతన్య ఆసియాలోనే అతిపెద్ద విద్యాసంస్థగా అవతరించింది.

# సైబర్ బాధితులకు లోక్‌అదాలత్ ద్వారా రూ.7.9 కోట్ల అందజేత

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోతున్న బాధితులను ఆదుకునేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేబట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. గడచిన కొన్ని నెలల కాలంలో అమాయ కులు, మహిళలను మాయమాటలతో పాటు భయభ్రాంతులకు గురిచేసిన సైబర్ నేరగాళ్ల వారి బ్యాం కు ఖాతాలలో వున్న కోట్లాది రూపాయలను నిమిషాల వ్యవధిలో కొల్లగొట్టిన విషయం తెలిసిందే. దీనిపై వెంటనే ఫిర్యాదు చేసిన బాధితుల పక్షాన నిలిచిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు హుటాహుటిన కేసులు నమోదు చేసి సైబర్ నేరగాళ్ళ, వారి సహచరుల బ్యాంకు ఖాతాలలో వున్న బాధితుల కోట్లాది రూపాయల నగ దును జప్తు చేయడం విదితమే.

ఇక ఇలా దేశవ్యాప్తంగా అయా నగరాలలోని బ్యాంకుల్లో జప్తు చేసిన నగదును బాధితులకు అందజేసే కార్యక్రమం ఈ నెల ఎనిమిదవ తేదీన శనివారం నాడు హైదరాబాద్‌లో జరిగిన మెగా లోక్ అదాలత్‌లో జరిగింది. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులతో పాటు రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ అధికా రులు ఈ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా 2973 కేసులకు సంబంధించిన బాధితులకు ఏడు కోట్ల 90 లక్షల రూపాయలను అందజేశారు. ఇ దే సమయంలో పెండింగ్‌లో వున్న మరో 1171 కేసుల విచారణను వేగవంతం చేశారు. వీరికి కూడా న్యాయం చేసేందుకు చర్యలు చేబట్టారు. కాగా గత మార్చి నెల లో 803 కేసులను పరిష్కరించి మూడు కోల 66 లక్షల 83 వేల 748 రూపాయలను బాధితులకు అందచేశామని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ ఆదివారం నాడు మీడియాకు వెల్లడించారు. కాగా సైబర్ నేరగాళ్ల ఆగడాలపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని, ఎట్టి పరిస్థితుల్లో వారికి భయపడవద్దని ఆమె కోరారు. ఈ తరహా ఘటనలపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

# హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్ చేసిన ఢిల్లీ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పోలీసు శాఖ లోని కీలకమైన హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని బహిరంగంగా వేలం వేసిన ఢిల్లీకి చెందిన నేరగాడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇంతకుముందు ఢిల్లీలో ఆధార్‌కార్డుల వివరాలు భద్రంగా వుండే సర్కారు యాప్‌ను ఇదే తరహాలో హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని లీక్‌చేసినట్లు తేలింది. వివరాలను డిజిపి రవిగుప్తా ఆదివారం మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర పోలీసు శాఖలో హాక్ ఐ ప్రత్యేకత గురించి తెలిసిందే. మొబైల్ అప్లికేషన్‌గా వున్న ఈ యాప్‌ను మహిళలతోపాటు అనేకమంది పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు వాడుతుండడం విదితమే. హాక్ ఐ యాప్ ఏర్పాట్యాక మహిళలతోపాటు అనేక మంది బాధితులు నేరుగా పోలీసులకు యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం సులభతరంగా మారింది. ఈ యాప్‌ను వారంరోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్‌చేసి ఇందులోని సమాచారాన్ని బహిరంగపరచి వాటిని వేలం వేస్తున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించడం సంచలనం రేపింది. దీనిపై సైబర్‌సెక్యూరిటీ బ్యూరో అధికారులు కేసు నమోదుచేసి ప్రత్యేక ఉపకరణాలను వాడి హాక్ ఐ యాప్‌ను ఎవరు హ్యాక్ చేశారనే దానిపై విచారించగా ఢిల్లీకి చెందిన ఓ నేరగాడు ఈ నేరానికి పాల్పడినట్లు తేలింది. గత యేడాది ఢిల్లీ రాష్ట్రంలో ఆధార్‌కార్డుల సమాచారం వుండే ఓ యాప్‌ను ఇతడు హ్యాక్‌చేసి సమాచారాన్ని బహిరంగపరిచినందుకు అరెస్టు చేశారు. అయితే బెయిల్‌పై వచ్చిన ఇతను వారం క్రితం తెలంగాణ పోలీసు విభాగంలోని హాక్‌ఐ యాప్‌ను హ్యాక్ చేసి అందులోని సమాచారాన్ని చోరీచేశాడు. ఇతన్ని శనివారం ఢిల్లీలో అరెస్టు చేశారు. ఇదే సమయంలో టిఎస్ కాప్ యాప్‌ను కూడా ఇతరు హ్యాక్ చేసేందుకు యత్నించినా అందులో సఫలం కాలేకపోయాడు. హాక్ ఐ యాప్ హ్యాకింగ్‌లో ఇంకా ఏమైనా నేరం జరిగిందా? అనే దానిపై విచారణ సాగుతోంది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్, ఎస్‌పిలు భాస్కరన్, విశ్వజింత్ తదితరులను డిజిపి అభినందించారు.

# జూరాలకు మొదలైన వరద

**3,930 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు**

**ప్రస్తుతం 4.618 టిఎంసిల నిల్వ**



జూరాల ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 9, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయినిగా మారిన జూరాల ప్రాజెక్టుకు వరద ప్రారంభమైంది. జూరాల జలాశయానికి ఎగువన, అటు కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జూరాల జలశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నది. డెడ్ స్టోరేజీకి చేరిన జూరాలలో వరద ప్రారంభం కావడంతో ఉమ్మడి పాలమూరుకు సాగు,తాగునీటి అవసరాలు తీరనున్నాయి. శనివారం 3,305 క్యూసెక్కులు, ఆదివారం 3,930 క్యూసెక్కుల వరద నీరు డ్యాంకు చేరింది. ఈ సీజన్‌లో వరద ప్రారంభం ఇదే మొదటిసారి. గత యేడాది వర్షాలు ఆశించిన మేరకు కురవకపోవడంతో తాగునీటికి సైతం కొంత ఇబ్బంది ఏర్పడింది. ఈక్రమంలో పాలమూరు ప్రజల తాగునీటి అవసరాలకు తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వాన్ని నీటి విడుదల చేయాలని కోరింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి గత నెల 1.8టీఎంసీల నీటి విడుదలకు ఒప్పించారు. దీంతో తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 318.516 కాగా ప్రస్తుతం 315.610మీటర్లుగా ఉన్నది. అదేవిధంగా 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 4.618 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. గత రెండు రోజులుగా 8వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరినట్లు అధికారులు తెలిపారు. అయితే జూరాలకు ఎగువన ఉన్న ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండకపోవడంతో గేట్లు ఎత్తలేదు. భారీ వర్షానికి వరద స్వల్పంగా వరద వచ్చిచేరుతున్నట్లు అధికారులు తెలిపారు.

# రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి

**సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ చిత్రారామచంద్రన్ నియామకం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పి లేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి(రిటైర్డ్), తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యులుగా పల్లె ప్రదీప్‌కుమార్‌రెడ్డి (అడ్వకేట్, జ్యూడిషియల్ మెంబర్), రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిత్రారామచంద్రన్ (టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ మెంబర్) బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వ జిఓ నం.67 ద్వారా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి ట్రిబ్యునల్ చైర్మన్‌గా, జిఓ నెం.68 ద్వారా సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, చిత్రా రామచంద్రన్ నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేయగా, వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్, సభ్యులకు 'రెరా' అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, సభ్యులు కె.శ్రీనివాస్‌రావు, జె.లక్ష్మీనారాయణ, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్, సభ్యుల తోపాటు రెరా అథారిటీ చైర్మన్, సభ్యులు సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో 'రెరా' అడ్జుడికేటింగ్ ఆఫీసర్ లతీఫ్-ఆర్- రెహమాన్, 'రెరా' జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరిపాలనాధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రివర్గం ఇదే..



ఆదివారం ప్రమాణం అనంతరం రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో ప్రధాని మోడీ, ఇతర మంత్రులు

# మోడీ 3.0 సర్కార్

>> ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తన కేబినెట్‌సహచరులకు అభివాదంచేసారు. వరుసగా మూడోసారి సార్వత్రిక ఎన్నికల్లోను బిజెపిని విజయపథంలోనడిపించిన నరేంద్రమోడీ తొలిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిననేతగా చరిత్రసృష్టించారు. నెహ్రూ తర్వాత ఏప్రధాని వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈస్థాయిలో గెలిపించలేదు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేదక ఉటుంబంలోజన్మించిన మోడీ రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టారు. ఆ తర్వాత ఇక రాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు.తనదైన నాయకత్వ పటిమతో వరుసగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణమెజార్టీ సాధించగలిగారు. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ గ్యారంటీపేరుతో గెలుపుబాధ్యతలను తన భుజాలపై వేసుకుని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయ తీరాలకు చేర్చారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారంచేసిన రెండవ కాంగ్రెస్సేతర నాయకుడు ప్రధానిమోడీయే. అత్యధిక కాలంప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెస్సేతర నాయకుడిగా కూడా ప్రధానిమోడీ రికార్డు సృష్టించారు. ప్రధానిమోడీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గంనుంచి 1.5 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదే 2019 ఎన్నికల్లో 4.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రపతిభవన్ లాన్స్‌లో ఈ ప్రమాణస్వీకార వేడుకలు కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగాయి. ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రిగా పనిచేస్తూ బిజెపికి తిరుగులేని నాయకుడిగా ఎదిగిన నరేంద్రమోడీని 2014 ఎన్నికల సమయంలోనే ప్రధానిఅభ్యర్థిగా నరేంద్రమోడీని అప్పటి పార్టీ జాతీయ నాయకుడు రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించారు. అప్పటినుంచి కేంద్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడంతోపాటు రెండుపర్యాయాలు పూర్తికాలం పనిచేసిన ప్రధానిగా గుర్తింపుపొందారు. అంతేకాకుండా దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటుచేయడంలో ఆయన శక్తివంతమైన నాయకుడిగా కృషిచేసారు. 2024 ఎన్నికల్లో మూడోసారి ప్రధానిపదవిని చేపట్టి జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధాన మంత్రిగా రికార్డును సాధించారు. ఎన్డీయే కూటమిని వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించారు. అలాగే భారతీయ జనతాపార్టీని విజయపథంలో నడిపించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేద కుటుంబల్లంఓ జన్మించిన మోడీ రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అప్పటినుంచి ఇక క్రియాశీలకరాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు.

## 8274 రోజులు+మోడీ

>> రికార్డులు చెపుతున్నాయి. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సైతం పదేళ్ల నాలుగురోజులపాటు పనిచేసారు. మొట్టమొదటి సిక్కు ప్రధానమంత్రిగాకూడా ఆయన రికార్డుసాధించారు. రెండుసార్లు యుపిఎ ప్రభుత్వంలోప్రధానమంత్రిగా పనిచేసారు. అలాగే దక్షిణాది రాష్ట్రాలనుంచి మొట్టమొదటిసారిగా పివి నరసింహారావు కూడా నాలుగేళ్ల 330 రోజులపాటుపనిచేసారు. 1991 జూన్ 21నుంచి 1996 మే 16వ తేదీవరకూ ఆయన ప్రధానిగా పనిచేసారు. ప్రధానమంత్రులందరిలోనూ తాత్కాలిక ప్రధానిగా గుల్జారిలాల్‌నందా అతితక్కువ కాలం అంటే 13 రోజులు మాత్రమే ప్రధానిగా రెండుపర్యాయాలు వ్యవహరించారు. తర్వాత లాల్‌బహదూర్‌శాస్త్రి ఏడాది 216 రోజులు పనిచేసారు. ఇందిరాగాంధీజీ 11 ఏళ్ల 59 రోజులు, చరణ్‌సింగ్ 170 రోజులు, మొరార్జీ దేశాయ్ రెండేళ్ల 126 రోజులు, రాజీవ్‌గాంధీ ఐదేళ్ల 32 రోజులు, విపిసింగ్ 343రోజులు, సమాజ్‌వాదిజనతాపార్టీ నేత చంద్రశేఖర్ 223రోజులు, హెచ్‌డి దేవెగౌడ 324 రోజులు, ఇంర్‌కుమార్ గుజ్రాల్ 332 రోజులు, ఇపుడు నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాద్యతలుచేపట్టారు.

## ఎపికి ముగ్గురు, తెలంగాణకు ఇద్దరు

>> ఆయన తండ్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు కూడా కేంద్ర సంకీర్ణ కేబినెట్‌లో సభ్యునిగాపనిచేసినవారే. అలాగే పార్టీపరంగా ఎన్నికయిన నరసాపురం ఎంపి భూపతిరాజు శ్రీనివాస వర్మకు కేబినెట్‌లో సహాయ హోదా దక్కింది. ఆయనతోపాటుగానే మొదటిసారిగా ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల్లో అరంగేట్రంచేసి గుంటూరు ఎంపిగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్‌కు కూడా సహాయ మంత్రిపదవి లభించింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 866081
2nd Prize Rs.7000/- 12133
3rd Prize Rs.3500/-
06824 20894 27558 37693 45930
50394 69986 71942 72868 87879
4th Prize Rs.200/-
1742 2067 3306 3549 3714 4561 5721
7214 7448 8510
5th Prize Rs.100/-
1159 1365 5288 7039 7043 7259 7982
8847 9234 9492
6th Prize Rs.50/-
0009 1324 2713 3982 6651 8035 9368
0153 1376 2843 4050 6766 8326 9404
0253 1421 2919 4504 6803 8464 9411
0332 1427 3002 4945 6886 8468 9552
0469 1543 3065 4986 7126 8528 9562
0603 1828 3067 5233 7195 8531 9563
0745 1947 3136 5464 7205 8616 9696
0770 2167 3181 5489 7490 8790 9742
0881 2337 3210 5525 7695 8858 9849
0947 2366 3211 5776 7728 8862 9926
0998 2371 3541 5791 7761 8879
1202 2425 3581 5881 7909 9012
1217 2594 3797 5916 7916 9159
1226 2606 3860 5955 7932 9328
1238 2658 3871 6046 7954 9343

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 574542
2nd Prize Rs.7000/- 41897
3rd Prize Rs.3500/-
09487 34980 36930 38832 40170
54437 77671 82524 96903 98836
4th Prize Rs.200/-
2839 3436 4595 5219 5466 6471 6797
7187 8603 9894
5th Prize Rs.100/-
0288 1915 2362 3121 4772 4789 6024
6341 7343 9124
6th Prize Rs.50/-
0041 1743 2932 4487 5763 7275 9337
0217 1756 3005 4496 5822 7502 9346
0365 1820 3051 4598 5919 7838 9353
0620 1887 3099 4608 6079 7930 9371
0724 2049 3254 4618 6104 8236 9468
0825 2147 3271 4672 6262 8259 9597
0954 2151 3431 4683 6436 8581 9623
1308 2174 3503 4695 6443 8628 9634
1456 2328 3550 4704 6609 8666 9890
1536 2341 3574 4941 6743 8720 9941
1539 2598 3600 5090 6875 8809
1565 2616 3620 5106 6970 8849
1571 2626 4051 5137 7191 8864
1588 2828 4113 5214 7205 8881
1618 2832 4265 5721 7272 9180

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:09/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 426895
2nd Prize Rs.7000/- 25120
3rd Prize Rs.3500/-
08961 20599 35752 41392 42149
43431 79920 80241 89816 91390
4th Prize Rs.200/-
1138 1776 2067 2605 3142 4154 4318
6956 9829 9967
5th Prize Rs.100/-
1943 2248 3810 3870 5920 6458 7887
8007 8317 8531
6th Prize Rs.50/-
0256 2126 3332 4843 6366 7842 9239
0275 2219 3549 4856 6430 7846 9245
0332 2307 3660 5119 6569 7901 9302
0473 2385 3874 5171 7093 8229 9594
0600 2444 3977 5184 7178 8585 9603
0916 2539 3978 5486 7209 8620 9613
0974 2807 4045 5515 7340 8621 9739
1038 2824 4103 5624 7342 8720 9776
1080 2829 4138 5629 7469 8810 9946
1159 2984 4288 5670 7539 8859 9959
1198 3084 4373 5902 7571 8879
1472 3088 4723 6003 7574 8988
1575 3150 4788 6027 7593 8996
1880 3184 4807 6094 7711 9119
1887 3200 4809 6361 7813 9197

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 455630
2nd Prize Rs.7000/- 18806
3rd Prize Rs.3500/-
25646 37962 41052 45483 54896
56403 56681 67734 78847 82065
4th Prize Rs.200/-
2168 2450 3510 4458 4518 6125 6219
6944 7354 9500
5th Prize Rs.100/-
1001 2337 3823 5495 5531 7557 8213
8368 9320 9373
6th Prize Rs.50/-
0132 1863 3260 5243 6767 7969 9560
0138 1901 3311 5253 6777 8089 9581
0165 1938 3371 5316 6849 8198 9659
0223 2126 3431 5441 6857 8228 9687
0255 2160 3545 5591 6939 8362 9722
0658 2169 3591 5753 6962 8372 9727
0659 2358 4140 6040 7240 8495 9785
0838 2414 4217 6280 7456 8524 9807
0868 2629 4324 6339 7523 8698 9974
0880 2701 4677 6444 7687 8939 9977
0937 2719 4687 6494 7689 9220
1078 2811 4817 6495 7844 9299
1241 2863 4914 6586 7875 9311
1502 2956 5008 6674 7902 9455
1734 3228 5112 6684 7933 9536

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 263208
2nd Prize Rs.7000/- 93989
3rd Prize Rs.3500/-
01959 20475 23663 39434 47196
54370 66309 77237 88927 98359
4th Prize Rs.200/-
0144 0552 2414 3724 3774 6046 6162
7041 7869 8860
5th Prize Rs.100/-
1993 2893 3297 4872 6223 8333 8808
9030 9610 9970
6th Prize Rs.50/-
0004 2256 3254 5182 6375 7734 9425
0067 2288 3263 5186 6582 7782 9573
0194 2479 3539 5205 6690 7803 9574
0250 2634 3654 5278 6696 7939 9755
0388 2720 3731 5519 6708 8117 9823
0799 2725 3795 5571 6712 8208 9835
0807 2825 4057 5612 6830 8264 9869
0965 2851 4181 5631 6871 8552 9950
1174 2911 4448 5735 6897 8645 9961
1516 2927 4552 5738 7008 8747 9997
1620 3087 4708 5769 7103 8967
1773 3131 4809 5855 7119 8974
2009 3139 4897 6043 7249 9063
2057 3226 4944 6084 7269 9259
2176 3227 5042 6280 7437 9412

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 237469
2nd Prize Rs.7000/- 37330
3rd Prize Rs.3500/-
01839 01856 05467 10470 17637
28524 44637 58717 61253 95291
4th Prize Rs.200/-
3386 4736 4819 5323 6480 7991 8869
9178 9551 9672
5th Prize Rs.100/-
0635 0888 1685 1936 3100 4545 5576
5957 7982 8791
6th Prize Rs.50/-
0034 1905 3688 4708 6274 7345 9159
0195 1906 3694 4798 6306 7363 9266
0205 1979 3705 4832 6489 7480 9385
0436 2001 3811 5079 6564 7685 9482
0629 2659 3898 5136 6597 7765 9492
0701 2732 3952 5363 6632 7859 9510
0723 2775 3982 5404 6867 8058 9666
1254 3012 4137 5556 6876 8146 9730
1353 3071 4282 5563 7016 8342 9813
1394 3095 4337 5636 7100 8343 9848
1439 3209 4566 5698 7133 8602
1553 3440 4584 5938 7181 8751
1565 3496 4591 5991 7203 8764
1727 3546 4605 6103 7267 8977
1876 3614 4695 6205 7283 9140

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 615130
2nd Prize Rs.7000/- 38701
3rd Prize Rs.3500/-
00910 02870 10967 47065 49370
50842 60465 68735 89790 97742
4th Prize Rs.200/-
1302 1464 1691 1962 3035 3948 5457
5612 6450 8694
5th Prize Rs.100/-
1406 2015 3264 4093 5802 6844 6877
8218 8341 9086
6th Prize Rs.50/-
0201 1817 2920 4029 5552 7167 8636
0316 1822 3014 4163 5582 7305 8767
0491 1943 3091 4309 5617 7343 8852
0576 1956 3338 4503 5653 7423 9060
0613 1987 3426 4601 5665 7465 9087
0890 1995 3513 4796 5672 7486 9296
0965 2208 3550 4975 6164 7581 9449
1030 2302 3644 4998 6265 7782 9739
1185 2312 3720 5107 6276 8013 9746
1254 2543 3772 5173 6298 8301 9829
1326 2595 3778 5188 6489 8343
1409 2756 3846 5193 6520 8428
1524 2888 3920 5319 6772 8450
1762 2889 3927 5376 6847 8467
1796 2903 3987 5434 7024 8508

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 126391
2nd Prize Rs.7000/- 48485
3rd Prize Rs.3500/-
00433 01272 06504 32345 34189
52079 54339 58320 86965 91204
4th Prize Rs.200/-
0805 1708 2751 3704 4061 5029 7121
7598 7687 8747
5th Prize Rs.100/-
0261 0744 1355 2147 5427 6663 7238
9046 9056 9723
6th Prize Rs.50/-
0182 1593 3167 4949 5789 7394 9106
0601 1690 3194 5136 6058 7397 9151
0606 1789 3280 5139 6081 7957 9208
0638 1907 3533 5286 6093 7990 9387
0671 2122 3542 5311 6167 8023 9402
0934 2379 3572 5320 6374 8091 9528
0975 2406 4100 5337 6535 8275 9565
1062 2886 4122 5345 6556 8339 9631
1198 2902 4125 5364 6646 8389 9685
1223 2911 4134 5423 6788 8510 9907
1267 2955 4247 5448 6839 8522
1293 2957 4700 5500 6948 8539
1309 2974 4764 5586 7052 8703
1429 3115 4799 5668 7163 8761
1517 3143 4839 5754 7178 8776

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 432793
2nd Prize Rs.7000/- 43690
3rd Prize Rs.3500/-
02068 25149 27988 48256 48942
72855 77305 81771 85959 98732
4th Prize Rs.200/-
0821 1351 1409 1921 4975 6543 7597
8139 9769 9970
5th Prize Rs.100/-
0624 1246 1838 4904 6297 6863 7125
7886 8721 9167
6th Prize Rs.50/-
0143 1849 3217 4387 5784 7323 8679
0205 1897 3311 4410 5981 7391 8940
0478 2044 3409 4420 5991 7424 9051
0490 2169 3436 4426 5994 7539 9168
0589 2278 3484 4693 6040 7951 9228
0731 2550 3567 4793 6108 7997 9281
0739 2675 3678 4822 6178 8082 9298
0767 2829 3824 4938 6292 8157 9563
1000 2896 3858 4945 6352 8203 9609
1295 2963 3967 5097 6489 8230 9755
1299 3045 4018 5105 6867 8361
1305 3094 4196 5129 6874 8415
1312 3118 4312 5200 6988 8480
1328 3126 4323 5280 7122 8506
1848 3163 4364 5574 7148 8663

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 884999
2nd Prize Rs.7000/- 54514
3rd Prize Rs.3500/-
04561 34486 37137 41722 42699
81926 82390 90994 91543 98316
4th Prize Rs.200/-
1076 2902 3002 3109 3671 3780 5364
6396 7350 9410
5th Prize Rs.100/-
1826 2871 3167 3225 3378 3545 4157
6425 6631 7043
6th Prize Rs.50/-
0037 1723 3218 4569 6619 7687 8989
0276 1762 3313 4582 6745 7825 9077
0306 1881 3359 4684 6774 7867 9324
0465 1940 3363 4792 6786 7876 9595
0551 1994 3460 4822 6812 7919 9634
0618 2275 3584 4855 6954 7929 9700
0633 2320 3595 5104 7139 8079 9738
0679 2375 3706 5239 7181 8193 9763
0698 2389 3729 5284 7308 8283 9933
0736 2678 3887 5437 7436 8354 9968
0880 2684 4037 5701 7476 8406
1261 2756 4113 6138 7562 8576
1363 2852 4410 6365 7609 8643
1482 2862 4431 6532 7652 8829
1676 3209 4526 6539 7659 8929

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 816934
2nd Prize Rs.7000/- 38221
3rd Prize Rs.3500/-
16181 27531 38917 49822 51596
62922 73230 73518 84257 95543
4th Prize Rs.200/-
2443 2491 3821 4429 6463 6733 7324
9018 9577 9594
5th Prize Rs.100/-
1188 1835 1879 2362 3347 5305 7006
7329 7865 8018
6th Prize Rs.50/-
0091 1504 2676 3699 5290 6788 8404
0174 1514 2697 3823 5310 6915 8825
0365 1599 2718 3874 5319 7672 9097
0409 1702 2890 3967 5421 7715 9150
0694 1792 3037 4029 5437 7730 9278
0696 1842 3113 4087 5469 7849 9544
0722 2018 3155 4464 5615 7930 9665
0778 2040 3321 4494 5741 7941 9756
0800 2175 3322 4583 5896 8053 9788
1114 2180 3380 4588 6063 8071 9905
1150 2247 3425 4668 6320 8142
1411 2298 3440 4818 6578 8143
1417 2309 3476 4876 6622 8267
1494 2511 3514 4997 6636 8283
1503 2589 3684 5212 6652 8400

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 672837
2nd Prize Rs.7000/- 83463
3rd Prize Rs.3500/-
15695 26356 37812 48224 48824
59421 61699 72624 83833 94483
4th Prize Rs.200/-
0142 0464 1074 1242 1725 1754 1789
4476 7746 7931
5th Prize Rs.100/-
0492 1312 1612 1742 3527 4641 5762
9145 9303 9767
6th Prize Rs.50/-
0010 1827 2909 4361 5636 7504 8808
0114 1874 2937 4437 5765 7735 8846
0189 1906 3025 4492 5776 7797 8863
0308 2074 3223 4531 5845 7969 8934
0363 2094 3366 4538 5986 7975 8943
0439 2147 3462 4554 6105 8012 9310
0565 2211 3474 4613 6467 8027 9324
0694 2308 3491 4762 6603 8074 9332
0893 2314 3702 4797 6624 8075 9537
0927 2376 3724 4933 6995 8115 9690
0984 2461 4157 4986 7022 8302
0992 2498 4186 5102 7116 8473
1106 2572 4202 5120 7267 8514
1159 2693 4211 5302 7314 8562
1522 2835 4241 5618 7318 8792

## 30 మంది కేబినెట్, ఐదుగురు స్వతంత్రులు
## 36 మంది సహాయమంత్రులు

**న్యూఢిల్లీ, జూన్ 9:** మూడోసారి ప్రధాన మంత్రిగా పాలన పగ్గాలుచేపట్టిన నరేంద్రమోడీ 72 మందిని తన మంత్రివర్గ సహచరులుగా తీసుకున్నారు. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా ఐదుగురు స్వతంత్ర పోర్టుఫోలియోలతో వ్యవహరిస్తున్నారు. మరో 36 మంది సహాయ మంత్రులుగా ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారంచేసారు. కేబినెట్‌లో ఆరుగురు మాజీ సీఎంలు కూడా ఉన్నారు.

గతకేబినెట్‌లోపనిచేసిన సీనియర్లను ప్రధాని మోడీ ఈసారి కూడా కేబినెట్‌లోకి తీసుకున్నారు. కాగా కేబినెట్‌లో సామాజికవర్గాల వారీగాచూస్తే 27 మంది ఒబిసిలకు కేటాయిస్తే ఎస్సీలకు పది, ఎస్టీలకు ఐదు, మైనార్టీలు ఐదుగురికిమంత్రిపదవిఉలు దక్కాయి. ఇక పార్టీలవారీగా కూడాచూస్తే బిజెపికి సింహభాగం దక్కింది. 61 మందికి కేబినెట్‌లో చోటు లభించింది. జెడిఎస్‌కు ఒకటి, టిడిపికి రెండు,జెడియుకు రెండు, ఆర్‌ఎల్‌డి ఒకటి, అప్నాదళ్ ఒకటి, ఎజెఎస్‌యుకి ఒకటి, శివసేన షిండే వర్గానికి రెండు, చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపికి ఒకటి దక్కాయి. అత్యధికంగా గత ప్రభుత్వం లోని మంత్రివర్గసభ్యులకే పదవులు దక్కాయి.

**కేంద్ర కేబినెట్ మంత్రులుగా ప్రమాణంచేసినవారిలో**

రాజ్‌నాథ్‌సింగ్(మాజీ రక్షణమంత్రి)
అమిత్‌షా(మాజీ హోంమంత్రి)
నితిన్ గడ్కరీ (మాజీ రోడ్డురవాణా, షిప్పింగ్ మంత్రి)
జెపినడ్డా (పార్టీచీఫ్‌ను మళ్లీ కేబినెట్‌లోకి తీసుకున్నారు)
శివరాజ్‌సింగ్ చౌహాన్ (ఎంపి మాజీ సీఎం)
నిర్మలా సీతారామన్(గత ప్రభుత్వంలో ఆర్థికమంత్రి)
డా.ఎస్.జైశంకర్(మాజీ విదేశాంగమంత్రి)
మనోహర్‌లాల్ ఖట్టర్ (మాజీ హర్యానా సీఎం)
హెచ్‌డి కుమారస్వామి (మాజీ కర్ణాటక సీఎం)
పియూష్‌గోయల్(మాజీ వాణిజ్య మంత్రి)
ధర్మేంద్రప్రధాన్ (మాజీ విద్యాశాఖ మంత్రి)
జితన్‌రామ్ మాంఝి(హిందూస్థానీ ఆవామి మోర్చా మాజీ బీహార్‌సీఎం)
రాజీవ్‌రంజన్‌సింగ్ (లలన్‌సింగ్, బీహార్‌సీఎం నితీశ్ విధేయుడు)
శరభానంద సోనోవాల్ (మాజీ అస్సాం సీఎం)
కింజరాపురామ్మోహన నాయుడు (టిడిపి నేత ఎంపి)
డా.వీరేంద్రకుమార్ (బిజెపి మూడోసారి మంత్రి)
జువల్ ఒరమ్ (బిజెపి)
ప్రహ్లాద్‌జోషి(కేంద్రమాజీ మంత్రి)
అశ్విని వైష్ణవ్ (కేంద్ర మాజీ మంత్రి)
గిరిరాజ్‌సింగ్ (కేంద్ర మాజీ మంత్రి)
జ్యోతిరాదిత్యసింధియా (కేంద్రమాజీ మంత్రి)
భూపేంద్రయాదవ్ (కేంద్ర మాజీ మంత్రి)
గజేంద్రసింగ్ షెకావత్( కేంద్ర మాజీ మంత్రి)
అన్నపూర్ణాదేవి (బిజెపినేత మొదటిసారి మంత్రి)
కిరెన్‌రిజిజు( కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి)
మన్సుక్ మాండవీయ (కేంద్ర వైద్యఆరోగ్యశాఖ మాజీ మంత్రి)
హర్‌దీప్‌సింగ్ పూరీ(కేంద్ర మాజీ పట్టణాభివృద్ధిమంత్రి)
గంగాపురం కిషన్‌రెడ్డి (కేంద్ర మాజీ మంత్రి)
చిరాగ్‌పాశ్వాన్( ఎల్జేపి మొదటిసారి కేంద్ర మంత్రి)
సిఆర్‌పాటిల్ (బిజెపి)

**సహాయ మంత్రులు స్వతంత్ర బాధ్యతలు**

రావ్ ఇందర్‌జీత్‌సింగ్ (ఆరుసార్లుఎంపి స్వతంత్రబాధ్యతలు)
జితేంద్రసింగ్ (ఉధంపూర్‌ఎంపి, కేంద్రమాజీ మంత్రి)
అర్జున్‌రామ్ మేఘవాల్ (కేంద్రకేబినెట్ మాజీ మంత్రి)
జయంత్‌చౌదరి (ఆర్‌ఎల్డీ,స్వతంత్ర ప్రతిపత్తి)

**సహాయ కేంద్ర మంత్రులు**

జితిన్‌ప్రసాద(యుపి మొదటిసారి మంత్రి)
శ్రీపాదనాయక్ (ఆరుసార్లు నార్త్‌గోవా ఎంపి)
పంకజ్ చౌదరి (గత కేబినెట్ సహాయ మంత్రి
కృష్ణపాల్ గుర్జర్ (ఫరీదాబాద్‌ఎంపి )
రామ్‌దాస్ అథవాలే(ఆర్‌పిఐ చీఫ్,గతకేబినెట్‌మంత్రి)
అనుప్రియా పటేల్ (అప్నాదళ్ చీఫ్ ఎంపి)
వి.సోమన్న (తుముకూరు కర్ణాటక)
సురేష్‌గోపి(కేరళ త్రిచూర్ ఎంపి)
చంద్రశేఖర్ పెమ్మసాని(టిడిపి మొదటిసారి మంత్రి)
ఎస్పీసింగ్ బాఘేల్ (ఆగ్రా ఐదోసారి ఎంపి)
శోభా కరాండ్లజే (బెంగళూరునార్త్ ఎంపి)
కీర్తి వర్ధాన్‌సింగ్ (మూడుసార్లు ఎంపి)
బిఎల్‌వర్మ (యుపి బిజెపి ఉపాధ్యక్షుడు)
శంతనుఠాకూర్ (బెంగాల్ ఎంపి )
బండి సంజయ్‌కుమార్ (కరీంనగర్ తెలంగాణ ఎంపి)
అజయ్‌తంటా(ఉత్తరాఖండ్ బిజెపినేత)
భూపతిరాజు శ్రీనివాసవర్మ
రక్షా ఖడ్సే
కమల్‌జీత్ షెరావత్
హర్ష్ మల్హోత్రా
ప్రతాప్‌రావ్ జాదవ్
ఎల్‌మురుగన్
కమలేశ్‌పాశ్వాన్
భగీరథ్‌చౌదరి,
సతీశ్‌చంద్ర దూబె
దుర్గాదాస్ ఉయికె
సుఖాంత్ మజుందార్
సావిత్రి ఠాకూర్
తోకన్‌సాహు
రాజ్‌భూషణ్‌చౌదరి,
నిముబెన్ బంభానియా
మురళీధర్ మోహోల్
జార్జికురియన్,
పవిత్ర మార్గరెట్టా

## జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో 2.5 లక్షల మందికి అర్హత

>> మార్కులు, రాజ్‌దీప్ మిశ్రా 333 మార్కులు, తేజశ్వర్ 331 మార్కులు, హేమంత్ దోషి 329 మార్కులు, సిద్విక్ సుహాస్ 329 మార్కులు సాధించి టాప్ 10లో ఉన్నారు. కాగా, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26,2024న దేశ వ్యాప్తంగా జరిగింది. రెండు సెషన్‌లలో జరిగింది. ఆన్సర్ కీ జూన్ 2న విడుదల కాగా... టాప్ 2.5లక్షల మంది విద్యార్థులు మాత్రమే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ మార్కులు గణనీయంగా పెరిగాయి. కాగా, అభ్యర్థులు జేఈఈఏడీవీ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. పేపర్1,పేపర్2 రెండింటి స్కోర్ కార్డులను చూడవచ్చు.

## ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రం రికార్డు

>> విభాగం పక్కాగా ఏర్పాట్లు చేసిందని వివరించారు.అందుకే ఈదురుగాలులు,అకాల వర్షాలకు కూడా రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు చేపట్టింది. సిఎం రేవంత్‌ఆదేశాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు వెనుకాడలేదు. ఈసారి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో జగిత్యాల,కామారెడ్డి,కరీంనగర్,మెదక్,నల్లగొండ,నిజామాబాద్, పెద్దపల్లి, సిద్దిపేట, సిరిసిల్ల,సూర్యపేట,యాదాద్రి,సంగారెడ్డిచ,నిర్మల్,మంచిర్యాల జిల్లాలు ముందంజలో ఉన్నాయి.

## కాశ్మీర్‌లో బస్సుపై కాల్పులు

>> ఉగ్రవాదుల కాల్పుల క్రమంలో బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. వాస్తవానికి పొరుగుననే ఉన్న రాజౌరి, పూంఛ్‌ప్రాంతాలతోపోలిస్తే రియాసీలో ఉగ్రకార్యకలాపాలు తక్కువే. తాజాగా జరిగిన దాడితో ఉగ్రవాదులు విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. గతమూడు దశాబ్దాల్లో జమ్ముకాశ్మీర్‌లో యాత్రీకుల బస్సులపై దాడులుచేయడం ఇది రెండోసారి 2017 జులైలో కాశ్మీర్‌లోని అనంతనాగ్‌జిల్లాలో అమర్‌నాథ్ యాత్రీకుల బస్సుపై దాడులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురు మృతిచెందారు. మరో 19 మంది గాయపడ్డారు. గాయపడిన వారి జాబితాను రూపొందిస్తున్నట్లు జిల్లా మేజిస్ట్రేట్ విశేష్‌మహాజన్ తెలిపారు. ఒపక్క జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్రం సమాయత్తం అవుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘంప్రతినిధులు ఈమేరకు రాష్ట్రంలో పర్యటించారు.

CCS నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్
(వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ, భారత ప్రభుత్వం)
బంబాలా, టోంక్ రోడ్, జైపూర్-302033, రాజస్థాన్
RKVY-RAFTAAR ఆధీనంలోని కొహోర్ట్-11 కొరకు CCS NIAM అగ్రి ఇన్నోవేషన్ మరియు ఇన్‌క్యుబేషన్ కేంద్రం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది
దరఖాస్తులకు పిలుపు
స్టార్టప్ అగ్రి-బిజినెస్ ఇన్‌క్యుబేషన్ ప్రోగ్రాం (MVPకు ప్రొటోటైప్)
i. ఒక నెల ఆన్‌లైన్/ నివాసం ఉండే శిక్షణ
ii. రూ.25 లక్షల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్
అగ్రి ప్రిన్యూర్‌షిప్ ఓరియంటేషన్ ప్రోగ్రాం (ప్రొటోటైప్‌కు ఐడియా)
i. ఒక నెల ఆన్‌లైన్/నివాసం ఉండే శిక్షణ
ii. రూ.5 లక్షల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్
స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రాం
i. ఒక నెల ఆన్‌లైన్/నివాసం ఉండే శిక్షణ
ii. రూ.4 లక్షల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్
మరిన్ని ఎక్కువ వివరాలకు దర్శించండి:
www.niam-nabi.com
E-mail: nabi@ccsniam.ac.in
CBC 01375/12/0004/2425 మొబైల్: +91 9001556965 / 9167963551

## వారం - వర్జ్యం

తేది : 10-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చవితి సా.4.15,
పుష్యమి రా.9.39
వర్జ్యం ఉ.11.30-1.14
దు.ము.12.41-1.34, 2) మ.3.19-4.12,
శుభ సమయం : ఉ.9.00-9.40,
సా.5.30-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** కొత్త, పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు.

**కర్కాటకం :** శ్రమధికం. బంధువులతో ఏర్పడిన విబేదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** ముఖ్యులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

**తుల :** సంఘంలో గౌరవం పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాహ యత్నాలు కలిసివస్తాయి.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయమైన నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** నూతన ఉద్యోగ లాభం పొందుతారు. ప్రముఖులను కలిసి విలువైన సమాచారం తెలుసుకుంటారు.

**మీనం :** ముఖ్యమైన, పనుల్లో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వచ్చే నెల బడ్జెట్ అసెంబ్లీ

>> సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా ఓటాన్ అకౌంట్‌ను ప్రవేశపెట్టింది, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల కాలానికి రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్‌కు అమోదం పొందింది. ఓటాన్ అకౌంట్ గడువు జూలై నెలాఖరు వరకు ఉంది. ఆ లోగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఉభయసభల ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకోసం జూలై 2వ లేదా 3వ వారంలో రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూపకల్పన సమయంలో సర్కార్ విస్తృత కసరత్తు చేసింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు ఉజ్జాయింపుగా నిధులను కేటాయించారు. ఇప్పుడు పూర్థి స్థాయి బడ్జెట్‌లో గ్యారంటీలకు నిర్దిష్ట మొత్తాన్ని కేటాయించనున్నారు. రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీకి సంబంధించి కూడా నిధులు పొందుపరచనున్నారు. అయితే ఈలోగా కేంద్ర ప్రభుత్వం కూడా పూర్థిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే నిధులకు సంబంధించిన మరింత స్పష్టత రానుంది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటల రాజేందర్?

>> చేరికల కమిటీ బాధ్యతలు నిర్వహించారు. మరోవైపు ఢిల్లీలోనే ఉన్న పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈటల రాజేందర్ సోమవారం కేంద్ర మంత్రి అమిత్ షాను కలవనున్నట్లు సమాచారం. రాష్ట్ర అధ్యక్ష పదవిపై దీనిపై చర్చించే అవకాశం ఉంది. అమిత్ షా భేటితో అధ్యక్ష పదవిపై ఒక క్లారిటే వచ్చే అవకాశం ఉంది. మరోవైపు ఈటల రాజేందర్ ఆదివారం అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వశర్మను మర్యాపూర్వకంగా కలిసారు. ఈటల రాజేందర్ వెంట ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, రామారావు పటేల్, సూర్య నారాయణగుప్తాలు ఉన్నారు.

# మోడల్ మునిసిపాలిటీగా మధిర



వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లో వ్యాపారితో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## మధిర ఉజ్వల భవిష్యత్ మనందరి బాధ్యత
## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**మధిరరూరల్-ప్రభాతవార్త:** మధిర మునిసిపాలిటీని అభివృద్ధిలో ఓ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు అధికారులు, స్థానిక నేతలు సమిష్టిగా కృషిచేయాలని డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంజిల్లా మధిరలోని తమ క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ అధికారులు, పాలకవర్గం, అఖిలపక్ష నేతలతో కలిసి మధిర మునిసిపాలిటీ అభివృద్ధికి చేపట్టా ల్సిన చర్యలు, ప్రస్తుతం ఉన్న సమస్యలపై భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారు మధిర అభివృద్ధిని చూసేందుకు వచ్చేలా అంతా కృషి చేయాలని కోరారు. మధిర పట్టణానికి ఉజ్వల భవిష్యత్ ఉందని, అది మనందరి బాధ్యత, అభివృద్ధిని భారంగా భావించే వారిని వదిలించుకొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. కోడ్ ముగిసిన వెంటనే ఒక్కరోజు కూడా వృథా కాకూడదనే ఉద్దేశ్యంతో మధిర పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పాలన, అభివృద్ధి రెండింటిని గాడిలో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, మధిరకు పెద్ద ఎత్తున నిధులు వస్తా యన్న ఆశతో ప్రజలు ఉన్నారని, కక్షలు, కార్ప ణ్యాలకు తావు లేకుండా రాజకీయ పార్టీల కతీతం గా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకుగానూ రూ.128కోట్లు కేటా యిస్తూ ఇప్పటికే జీవో విడుదలైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వెంటనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. విద్యా, వైద్యం, శానిటేషన్, తాగునీరు, విద్యుత్ ఇలా ఏ విషయంలోనైనా మధిర పట్టణంలో ఇబ్బంది ఉండదన్న భరోసా కల్పించాలన్నారు. అధికారుల పనితీరుపై ప్రతినెలా సమీక్ష చేస్తానని, నిర్లక్ష్యంగా ఉంటే వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మునిసిపాలిటీలో వాహనాలకు జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలుచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కౌన్సిలర్లు, పలుశాఖల అధికారులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. అనంతరం మధిరలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించి వ్యాపారులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష

### 3.02 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు
### 1 నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అనుమతించలేదు
### అక్టోబర్ 21 నుంచి గ్రూప్1 మెయిన్ పరీక్షల నిర్వహణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 31 జిల్లాల్లోని 897 పరీక్షా కేంద్రాల్లో ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట దాకా పరీక్ష జరిగింది. ఒక్క నిమిషం నిబంధనతో చాలా మంది పరీక్ష రాయలేకపోయారు. పది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా... ఆ అభ్యర్థుల్ని నిర్వాహకులు లోపలికి అనుమతించలేదు. దీంతో చాలా మంది నిరాశతో వెనుదిరిగారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్1 ఉద్యోగ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. గతంలో రెండుసార్లు రద్దు అయిన ఈ పరీక్షను ఎట్టకేలకు ఆదివారం నిర్వహించారు. మొత్తం 4.03లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్ష రాయాల్సి ఉండగా... 3.02 లక్షల (74శాతం) మంది అభ్యర్థులు హాజరై పరీక్షలు రాశారు. గ్రూప్ 1 ప్రిలినరీ పరీక్షకు సంబంధించి కీని త్వరలోనే వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఓ ప్రకటనలో వెలువడింది. గ్రూప్-1 మెయిన్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి ప్రారంభం కానున్నాయని, దీనికి సంబంధించి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని టిజిపిఎస్‌సీ కార్యదర్శి డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ వెల్లడించారు. కాగా, గ్రూప్1 ప్రిలిమినరీ గత పేపర్స్ కంటే కాస్త ఈజీగా ఉంది మొత్తానికి మోడరేట్‌గా ఉందని పలువురు అభ్యర్థులు తెలిపారు. ఎకనామిక్స్ ఫాక్ట్ బేస్ ఇచ్చారు. పూర్తిగా చదివిన వారు మాత్రమే ఆన్సర్ చేయగలరు. ఎస్ అండ్ టీ టఫ్‌గా ఇచ్చారని కొందరు పేర్కొన్నారు. ఇక తెలంగాణ చరిత్ర కాస్త కఠినంగా ఉంది. ఆరు గ్యారంటీల నుంచి రెండు ప్రశ్నలు ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రశ్నలు ఈజీగానే ఉన్నాయి. మాథ్స్ రీజనింగ్ మోడరేట్‌గా ఉంది.

**జగిత్యాలలో ఇన్విజిలేటర్**

**అత్యుత్సాహం.. అభ్యర్థుల ఆందోళన**

జగిత్యాల పట్టణంలో నిర్వహించిన గ్రూప్1 పరీక్షలో గందగోళం ఏర్పడింది. ఓ ప్రైవేట్ కాలేజీలో ఇన్విజిలేటర్ అత్యుత్సాహం కారణంగా అభ్యర్థులు మార్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రూప్1 పరీక్షా కేంద్రం ముందు అభ్యర్థులు ఆందోళనకు దిగారు. పరీక్ష ముగియడానికి అరగంట టైం ఉన్నా కూడా 5 నిమిషాలు మాత్రమే ఉందని అభ్యర్థులను ఇన్విజిలేటర్ తొందరపెట్టారు. మ దీంతో సమయం మించిపోతుందనే తొందరలో చాలా మంది అభ్యర్థులు ఏదో ఒక అన్సర్‌ను బబుల్ చేశారు. తీరా చూస్తే ఇంకా సమయం ఉందని తెలియడంతో గ్రూప్1 అభ్యర్థులు ఆందోళన చేపట్టారు, ఇన్విజిలేటర్ తొందర పెట్టినందున తమకు మార్కులు తగ్గే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు అభ్యర్థులకు సర్ది చెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తాం

## కార్యకర్తలను కేంద్ర మంత్రులుగా తీర్చిదిద్దిన ఘనత బిజెపిదే: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** సిద్ధాంతమే ఊపిరిగా, పార్టీ కార్యకర్తలు మా కుటుంబం అనేలా పార్టీ కోసంనపనిచేసిన సాధారణ కార్యకర్తలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీసుకొచ్చి కేంద్ర మంత్రులుగా తీర్చి దిద్దిన ఘనత బిజెపిది అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఢిల్లీలో మాట్లాడారు. వచ్చే ఐదు సంవత్సరాలు నరేంద్రమోడి నాయకత్వంలో సంకల్ప పత్రాన్ని అమలు చేసేందుకు, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉత్సాహంతో, అంకితభావంతో పనిచేస్తామన్నారు. మూడోసారి నరేంద్రమోడి నాయకత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం కొలువుదీరిందన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఎన్‌డిఏ భాగస్వామ్య పార్టీలకు అవకాశం ఇచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వతంత్రంగా ఏ పార్టీతో పొత్తు లేకుండా తెలంగాణలో సుమారు 35 శాతానికిపైగా ఓట్లతో అత్యధిక సీట్లు సాధించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపపై, నరేంద్రమోడిపై విశ్వాసంతో అపూర్వ మద్దతు ఇచ్చి ఎనిమిది స్థానాల్లో గెలిపించారన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు, పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది సీట్లు సాదించామన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి, జాతీయ అధ్యక్షులు నడ్డాకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ నుంచి ద్దరు సభ్యులను కేంద్ర కేబినెట్‌కు ఎంపిక చేసినందుకు తెలంగాణ ప్రజల తరుపున దన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పదేళ్లలో దేశంలో రైల్వేలు, రహదారులు, పేదలకు ఉచిత రేషన్ సరఫరా, గ్రామాలకు ప్రధానమంత్రి సడక్ యోజన, ఇంటింటికి మంచినీటి సరఫరాతో అనేక సంక్షేమ కార్యక్రమాలు నరేంద్రమోడి ప్రభుత్వం చేపట్టిందన్నారు. రానున్న రోజుల్లో దక్షిణ భారతదేశంలో బిజెపిని పటిష్టం చేసుకునేలా మనమంతా పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేందుకు మరింత అంకితభావంతో పనిచేయాలన్నారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో మండుటెండలను కూడా లెక్క చేయకుండా పనిచేసి బిజెపికి ఎనిమిది స్థానాల్లో విజయం సాధించేలా కార్యకర్తలు పార్టీ శ్రేణులు శ్రమించారన్నారు. బిజెపి విజయానికి దోహదపడిని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు, మోర్చాల అధ్యక్షులు పధాధికారుల, రాష్ట్రనాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లీస్ పార్టీ పూర్తి స్థాయిలో పనిచేసిందన్నారు. కాంగ్రెస్ ముసుగులో బిజెపిని ఓడించే ప్రయత్నం చేసిన మజ్లీస్ పార్టీని ధీటుగా ఎదుర్కొని విజయం సాధించామన్నారు.

# వ్యవసాయ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక యాప్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో పంటలకు సోకుతున్న తెగుళ్లు, క్రిమి కీటకాల సమస్యలకు సంబంధించి వ్యవసాయ పరిశోధనా సంస్థ ఇక్రీశాట్ ప్రత్యేకమైన యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఇక్రీశాట్ రైతులకు ఎప్పటికప్పుడు పరిష్కారాలను చూపుతోంది. అందులో భాగంగా భూసారంతో పాటు, పంటలకు సోకే తెగుళ్లు, క్రిమికీటకాలను గుర్తించి, రైతులకు వాటి విషయంలో సత్వర పరిష్కార మార్గాలను అందించేందుకు ప్లాంటిక్స్‌తో కలిసి ఒక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో పనిచేసే ఈ యాప్ రైతులకు గొప్ప వరం కానుంది. దీన్ని ఉపయోగించి పంటను ఫొటో తీయగానే దానికి సోకిన చీడను విశ్లేషించి, నియంత్రణకు శాస్త్రీయ సూచనలను అందిస్తుంది. 700రకాల వ్యాధులను విశ్లేషించగలిగే ఈ యాప్ ప్రస్తుతానికి 20 భాషల్లో సేవలు అందిస్తోంది.

# జెఇఇ అడ్వాన్స్‌డ్-2024లో 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

### తెలుగు రాష్ట్రాలతోపాటు సౌత్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ నారాయణదే



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** జెఈఈ-అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సందేశ్ భోగాలపల్లి(హెచ్‌టి నెం. 246136003) 3వ ర్యాంక్,రాజ్‌దీప్ మిశ్రా(24106176),6వ ర్యాంక్, ఎం.బాలాదిత్య(245005057),11వ ర్యాంక్,రాఘవ్ శర్మ(242053073), 12వ ర్యాంక్, బిస్మిల్ సాహు(242072080) 16వ ర్యాంక్,ఆర్యన్ ప్రకాశ్(241104226),17వ ర్యాంక్,అమోఘ్ అగర్వాల్(241050091) 20వ ర్యాంకుతోపాటు 27,28,31,33,40,45,49, 51,54,59, 63,66, 70,74,76, 77,82,85,87,89,90,91,94,99 వంటి టాప్ 100లోపు 31 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకునానరని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూనారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. అలాగే వివిధమ కేటగిరీలలో ఎం.బాలాదిత్య (245005057) ఓబీసీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,శ్రీచరణ (246162014), పిడబ్లూడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,రాఘవశర్మ, జనరల్ ఈడబ్ల్యుఎస్ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్, బిస్వాన్ ఎస్‌సి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్, సుముఖ్ ఎస్టీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,గుండా జ్యోష్మిత జనరల్ పీడబ్ల్యుఎస్ పిడబ్ల్యుడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో ఏకంగా 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో పెను సంచలనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు, అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1,1,1,1,1,1,2,2,3, 3,3,4,4,5, 5,6, 6,7,7,8 వంటి 10 లోపు 19 ర్యాంకులు 11,11,11,12,12, 16,17, 19,20,20 వంటి 20లోపు 29 ర్యాంకులు,100 లోపు 126 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణ సాటిలేరని,సాటిరారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 2,00,000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. అనితరసాధ్యమైన శిక్షణ,రీసెర్చ్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌లు,మైక్రోషెడ్యూల్, బెస్ట్ స్టడీ మెటీరియల్,ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘన విజయా నికి కారణాలని తెలిపారు. 8వ తరగతి నుంచే జెఈఈకి అవసరమైన శిక్షణ అందించటంతోపాటు ప్రతివిద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద వహిస్తామన్నారు.

# 14, 15 తేదీల్లో జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనం

## తెలంగాణను గ్లోబల్ టూరిజం సెంటర్‌గా తీర్చిదిద్దుతాం: పర్యాటక శాఖ మంత్రి జూపల్లి



ఆదివారం తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడో సౌతిండియా వెడ్డింగ్ ప్లానర్స్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త :** జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనం హైదరాబాద్, హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జూన్ 14,15 తేదీలలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు తెలిపారు. ఈ ఈవెంట్ ద్వారా వివాహాలకు దక్షిణాది నుంచి ముఖ్యమైన సహకారం, జ్ఞానం, వేదికను అందించడం లక్ష్యమన్నారు. ప్రకృతి రమణీయతకు ప్రతీకగా నిలిచే తెలంగాణను గ్లోబల్ టూరిజం సెంటర్‌గా తీర్చిదిద్దుతామని, ఆదివారం బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ సౌతిండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వివాహ వేడుకలకు గమ్య స్థానంగా ఉన్న ప్పటికీ హైదరాబాద్ దాని చుట్టుపక్కల ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లు, రిసార్టుల్లో మాత్రమే నిర్వహిస్తు న్నారని అన్నారు. హైదరాబాద్‌కు ఆవల ఎన్నో సుందరమైన ప్రదేశాలు, పుష్కలమైన వనరులు ఉన్నాయనీ, చారిత్రక ప్రాముఖ్యత కలగిన కొండల నడుమ ఉన్న సాగర తీరం డెస్టినేషన్ వెడ్డింగ్‌కు అనువైన ప్రాంత మన్నారు. అలాగే, కృష్ణా నదీ తీరాన కొల్లాపూర్ లోని సోమశిల బ్యాక్ వాటర్ కూడా అద్భుతమైన కేంద్రమనీ, ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయా లను కల్పిం చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలం గాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు. మెడికల్ టూరిజం, ఎకో టూరిజం, అ డ్వెంచర్ టూరిజంసహా వివిధ టూరిజం రంగా లపై దృష్టి పెట్టినట్లు వివరించారు. డిస్టినేషన్ వెడ్డింగ్‌లను ప్రోత్సహించడానికి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా పర్యాటక కేంద్రా లను అభివృద్ధి చేయడానికి పెట్టుబడి దారులను ఆకర్షించడానికి చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. పర్యాటక శాఖ అభివృద్ధితో పాటు ఆదాయం పెరగడంతో యువతకు గణనీయమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. డెస్టినేషన్ హబ్‌గా, పర్యాటక రంగానికి ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణ స్థానాన్ని మరింత పటిష్టం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండి రమేశ్ నాయుడు, పర్యాటక శాఖ డైరెక్టర్ నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు బలరాంబాబు, ప్రధాన కార్యదర్శి రవి, ఎస్ఐడబ్ల్యుపిసి కన్వీనర్ శ్రవణ్, టీసీఈఐ కన్వీనర్ రామ్, టీసీఈఐ ఈవెంట్ ఎక్స్‌లెన్స్ అవార్డ్ కో కన్వీనర్లు హరీష్‌రెడ్డి, డా.సౌరభ్ సురేఖ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.హైటెక్స్ హెడ్ శ్రీకాంత్, టీసీఈఐ కన్వీనర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-4కు సంబంధించి 13 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** రాష్ట్రంలో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ ప్రక్రియలో కీలకమైన ధృవపత్రాల పరిశీలనకు టిజిపిఎస్సీ తేదీని ఖరారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 9న జనరల్ ర్యాంకుల జాబితాను ప్రకటించిన టిజిపిఎస్సీ... తాజాగా ధ్రువ పత్రాల పత్రాల పరిశీలనకు ఎంపికైన మెరిట్ జాబితాను విడుదల చేసింది. ఈనెల 13 నుంచి మెరిట్ అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఉంటుందని కమిషన్ తెలిపింది. పరిశీలన కోసం అవసరమైన పత్రాలన్నీ సిద్ధం చేసుకోవాలని అభ్యర్థులకు కమిషన్ సూచించింది. కుల ధ్రువీకరణ, బీసీ నాన్ క్రీమిలేయర్, దివ్యాంగ ధ్రువీకరన పత్రాలు, ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు స్టడీ,నివాస ధృవీకరణ పత్రం,ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 2021-22 ఏడాదికి సంబంధించిన ఈడబ్ల్యుఎస్ ధృవీకరణ పత్రంతోపాటు అవసరమైన పత్రాలన్నీ దగ్గర సమర్పించాల్సి ఉంటుందని, అభ్య ర్థులకు అదనపు గడువు ఇవ్వబోమని ఇప్పటికే టిజిపిఎస్సీ స్పష్టం చేసింది.

## పంటల స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంపు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** వ్యవసాయ పంటల రుణ పరిమితిని 10 శాతం చొప్పున రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ సిరఫారసు చేసింది. ఎకరానికి వరి పంటకు రూ.43 వేల నుండి రూ. 45 వేలకు పెంచారు. అదే విధంగా విత్తన వరికి రూ. 48 వేల నుండి రూ. 50 వేలకు, జొన్న పంటకు 18 వేల రూపాయల నుండి 20 వేల రూపాయలకు, సజ్జకు 15 వేల రూపాయల నుండి 17 వేల రూపాయలకు, మొక్కజొన్నకు రూ. 32 వేల నుండి రూ. 34 వేలకు, కందికి 22 వేల రూపాయల నుండి 24 వేల రూపాయలు, మినుముకు 19 వేల రూపాయల నుండి 21 వేల రూపాయలు, పెసరకు 20 వేల రూపాయల నుండి 22 వేల రూపాయలు, వేరుశెనగకు 28 వేల రూపాయల నుండి 30 వేల రూపాయలకు, నువ్వులకు రూ.19 వేల నుండి రూ.21 వేలు, పత్తికి రూ.44 వేల నుండి రూ. 46 వేలు, చెరకు రూ. 82 వేల నుండి రూ. 84 వేలకు పెంచుతూ సిఫారసు చేసింది.

# ఉల్లి కిలో రూ.50 వరకూ పెరుగుదల

### రాష్ట్రంలో తగ్గిన సాగు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** ఉల్లి ధరల రేట్లు పెరిగాయి. వారం రోజుల్లో దాదాపు రెట్టింపు అయ్యింది. హోల్ సేల్ మార్కెట్‌లో ఉల్లి ధర ఎక్కువగా ఉండటంతో రిటైల్ మార్కెట్లోనూ అంతకన్నా ఎక్కు రేటు పలుకుతోంది. మార్కెట్లో ప్రస్తుతం కిలో ఉల్లి ధర 40 నుండి 50 రూపాయల వరకూ పలుకుతోంది. వారం క్రితం వరకూ కిలో 20 రూపాయల నుండి 25 రూపాయల వరకూ ఉండేది. వారం రోజుల ముందు క్వింటాల్ ఉల్లి ధర 1,200 రూపాయల నుండి 1,300 రూపాయలు పలికిన ధర ఇప్పుడు 2,000 రూపాయల నుండి 2,400 రూపాయల వరకూ పెరిగింది. వాతావరణం అనుకూలించకపోవడంతో ఉల్లి దిగుబడులు తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి ధరలే కాకుండా మరోపక్క బంగాళాదుంపల రేట్లు కూడా పెరిగాయి.

రిటైల్ మార్కెట్లో కిలో 35 నుండి 45 రూపాయల వరకూ విక్రయాలు జరుగుతు న్నాయి. ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగి విపరీతమైన వేడి కారణంగా బంగాళాదుంప ఉత్పత్తి తగ్గిపోయినట్లు చెబుతున్నారు. దీంతో పాటు వర్షాల కారణంగా కూడా బంగాళాదుంపల ధరలు పెరుగుదలకు కారణమయ్యాయి. కాగా తెలంగాణలో ఉల్లి సాగు ఏటికేడాది తగ్గుముఖం పట్టింది. ప్రోత్సాహం లేకపోవడంతో పాటు, వర్షాభావం, చీడపీడల బెడద తదితర సమస్యల కారణంగా గిట్టుబాటు కాక రైతులు ఉల్లి సాగుపై శ్రద్ధ చూపించడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 32,034 ఎకరాల్లో ఉల్లి సాగవుతుండగా, గత ఏడాది అది 20,290 ఎకరాలకు తగ్గింది. ఈ ఏడాది 6,204 ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 11 జిల్లాల్లో మాత్రమే ఉల్లి సాగును రైతులు చేపట్టారు.

# శతకం పూర్తిచేసిన బామ్మ


**చిన్నశంకరంపేట, జూన్ 9, ప్రభాతవార్త:** నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించిన వాళ్లు చాలా అరుదుగా ఉంటారు. అలా నూరేళ్ల వయసు వచ్చినా సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్న ఓ అవ్వ.. కొడుకులు, కూతుళ్లు, మనవరాళ్లు, మునిమనవరాళ్ల సమక్షంలో ఆదివారం జన్మదిన వేడుకలను జరుపుకుంది. మండల పరిధి శాలీపేటకు చెందిన వడ్ల పుష్పమ్మ తన 100వ జన్మదిన వేడుకలను ఆమె కుమారులు వడ్ల మల్లేశం, వడ్ల బ్రహ్మాచారి, నలుగురు కూతుళ్లు ఘనంగా నిర్వహించారు. కొడుకులు, కూతుళ్లు, అల్లుళ్లు, మనవరాళ్లు, మునిమనవరాళ్లు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

# టిజిగా మార్పునకు రూ.2,767 కోట్ల ఖర్చంటూ తప్పుడు ప్రచారం

### సైబర్‌క్రైం పోలీసుల కేసు నమోదు.. నిందితుల కోసం గాలింపు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కారు ఇటీవల వాహనాలపై వుండే టిఎస్‌ను టిజిగా మార్చడం తెలిసిందే. దీనిని అన్ని సర్కారీ విభాగాలు అమలు చేస్తుండడం విదితమే. కాగా టిఎస్ నుంచి డిజిగా మార్చడానికి సర్కారుకు 2767 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని సోషల్ మీడియాలో ఒక నోట్ వైరల్ అవుతో ంది. ఈ నోట్ ప్రభుత్వం తరపున విడుదల అయినట్లుగా కూడా కొందరు ప్రచారం చేస్తుండగా ఇంకొందరు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు చేస్తోందని ప్రచారం చేయసాగారు. కాగా ఈ నోట్‌పై జిఎడి తీవ్రంగా స్పందించి దీనికి కారకులైన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సైబర్ క్రైం పోలీసుల కు ఫిర్యాదు చే సింది. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు విచారణ చేబట్టారు. ఈ ఫేక్ నోట్‌ను ప్రచారం చేస్తున్న నిందితుల కోసం గాలిస్తున్నారు. మ రోవైపు ఇదంతా అబద్ధమని, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అబద్ధమని జిఎడి అధికారులు వివరణ ఇచ్చారు. ఈ తరహా వార్తలను ప్రజలు నమ్మవద్దని వారు కోరారు.

# మోడీ కేబినెట్‌లో ఆరుగురు మాజీ సిఎంలు



**న్యూఢిల్లీ, జూన్ 9:** ప్రధాని నరేంద్రమోడీ కొత్తకేబినెట్‌లో ఈసారి ఆరుగురు మాజీ ముఖ్య మంత్రులకు కేబినెట్ హోదా దక్కింది. వివిధ రాష్ట్రాల్లో వీరంతా ముఖ్య మంత్రులుగా పనిచేసి కేంద్ర రాజకీయాల్లోకి వచ్చారు. హర్యానా ముఖ్య మంత్రిగా పనిచేసి తర్వాత లోక్ సభకు పోటీచేసి గెలిచిన మనోహర్‌లాల్ ఖట్టర్‌కు కేబినెట్ హోదా లభించింది. బీహార్‌లో జెడియు అధినేత నితీశ్‌కుమార్ రాజీనామాచేసిన తర్వాత ముఖ్యమంత్రిగా పనిచేసిన జితన్‌రామ్ మాంఝి తర్వాత సీఎం పదవినుంచి దిగిపోయి కొత్తగా హిందూస్థాన్ ఆవామీ మోర్చా పార్టీని స్థాపించి ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. ఎన్డీయేలో భాగస్వామి కావడంతోపాటు తాజాగా కేంద్ర కేబినెట్‌హోదా దక్కించుకున్నారు.

అదేవిధంగా కర్ణాటకనుంచి మాజీ సీఎం కుమారస్వామికి కేబినెట్‌హోదా లభించింది. మాజీ ప్రధానమంత్రి దేవెగౌడ కుమారుడిగా కర్ణాటక జెడిఎస్ అధ్యక్షుడిగా కూడా పని చేసి ముఖ్యమంత్రిగా కూడా కొనసాగారు. ఎన్డీయే కూటమిలో చేరడంతో ఆయనకు కేబినెట్ మంత్రిపదవిలభించింది.

ఈశాన్య రాష్ట్రం అస్సోం ముఖ్య మంత్రిగా పనిచేసిన శరభానంద సోనోవాల్‌కు సైతం ఈసారి కేబినెట్‌లోకి తీసుకోవడంతోపాటు కేబినెట్‌హోదా ఇచ్చారు. ఇక సుదీర్ఘకాలం పాటు మధ్యప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేసిన శివరాజ్‌సింగ్‌చౌహాన్ స్థానంలో మోహన్‌యాదవ్‌ను సీఎంగా నియమించిన బిజెపి శివరాజ్‌సింగ్‌ను కేంద్ర రాజకీయాల్లోకి రప్పించింది. లోక్‌సభకు పోటీచేసి గెలిచిన చౌహాన్‌కు కేబినెట్ హోదా మంత్రిపదవిని కట్టబెట్టింది. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి బిజెపి జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన రాజ్‌నాథ్‌సింగ్ మోడీ ప్రభు త్వంలో రక్షణశాఖ మంత్రిగా పనిచేసారు. ఈసారి కూడా ఆయన్ను కేబినెట్‌లో సీనియర్ సహచరునిగా మోడీ తీసుకున్నారు.



కొత్త మంత్రులుగా ఎంపికైన ఎంపీలకు ప్రమాణ స్వీకారానికి ముందు తేనేటి విందు ఇచ్చి మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## ప్రజల ఆకాంక్షలకు
# అనుగుణంగా..
## తేనీటి విందులోప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రధానిమోడీ ప్రమాణ స్వీకారానికి ముందు బిజెపినుంచి కాబోయే మంత్రులకు తేనీటి విందును ఏర్పాటుచేసారు. దేశ అభివృద్ధికోసం ఈభేటీలో మోడీనేతలకు కీలకసూచనలు చేసారు. కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసిన మరుక్షణమే బాధ్యతలపై దృష్టిసారించాలని దేశ అభివృద్ధికోసం చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా పనిచేయాలనిమోడీ దిశానిర్దేశంచేసారు. మంత్రులుగా కేబినెట్‌లోప్రమాణస్వీకారంచేసే అందరితోనూ మోడీ తన నివాసంలో భేటీ అయ్యారు. ప్రతి ఒక్కరు కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించాలనిసూచించారు.

మీకు అప్పగించిన బాధ్యతలన్నింటినీ చిత్తశుద్ధితో నిజాయితీతో పూర్తిచేయాలని, అలాంటి నేతలనే ప్రజలు విశ్వసిస్తారని గుర్తుంచుకోవాలని స్పష్టం చేసారు. అందరు ఎంపిలకు గౌరవం ఇవ్వాలని, వారి స్థాయిని గౌరవించాలని సూచించారు. వారంతా ప్రజలనుంచి ఎన్నుకోబడినవారని వారిని గౌరవిస్తేప్రజలను గౌరవించినట్లేనన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులనుసైతం గౌరవించాలన్నారు. సమిష్టిగా సమిష్టిస్ఫూర్తితో పనిచేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బిజెపి సీనియర్లు అమిత్‌షా, రాజ్‌నాథ్, నితిన్‌గడ్కరీ, పియూస్‌గోయల్, అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్, మన్సుక్ మాండవీయతదితరులు ఈ సమావేశంలోపాలొన్నారు. కేబినెట్‌లోకి కొత్తగా మనోహర్‌లాల్ ఖట్టర్, శివరాజ్‌సింగ్ చౌహాన్, బండిసంజయ్, రవ్‌నతీత్‌సింగ్ బిట్టు తదితరులున్నారు.






ప్రధాని మోడీ ప్రమాణస్వీకారానికి హాజరైన భూటాన్ ప్రధాని షెరింగ్ టొబ్గే, మాల్దీవ్స్ ప్రెసిడెంట్ మహ్మద్ మొయిజ్జు, నేపాల్ ప్రధాని పుష్పకుమార్ దహల్, మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ జగ్నాథ్

## కళింగ పీఠంపై
# తొలిసారి బిజెపి సిఎం

**భువనేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో తొలిసారి ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి రెడీ అవుతోంది. జూన్ పదిన ప్రమాణస్వీకారం అనుకున్నారు. కానీ 12వ తేదీకి వాయిదావేసారు. ప్రధాని మోడీ బిజి షెడ్యూలు కారణంగా మార్పులు చేసారు. ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేయడం, మరుసటిరోజు కొత్త ఎంపిలతో మోడీ భేటీ అవుతుండటంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు బిజెపినేతలు జతిన్ మొహంతి, విజయ్‌పాల్ సింగ్‌లు వెల్లడించారు. బిజెపి శాసనసభా పక్ష సమావేశం కూడా జూన్ 11న జరగనుంది. ఈ క్రమంలోనే ఒడిశా కొత్త సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం వాయిదాపడింది. ఒడిశా కొత్తముఖ్య మంత్రి ఎవరనే విషయంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీనియర్ బిజెపి నాయకుడు కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సురేశ్‌పుజారి పేరు తెరపైకి వచ్చింది. ఢిల్లీ బయలుదేరి వెళ్లడంతో సీఎం ఆశావహుల జాబితాలో పూజారి పేరు ఉందనే అంచనాలున్నాయి. 2019 ఎన్నికల్లో బార్‌గడ్ లోక్‌సభ స్థానంనుంచి గెలిచారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో బ్రజారాజ్‌నగర్ అసెంబ్లీ స్థానంనుంచి గెలిచారు.

అయితే సీఎం ఎవరనే ఉత్కంఠ వీడాలంటే రెండురోజులు ఆగాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ అన్నారు. బిజెపి పార్లమెంటరీ బోర్డు తుదినిర్ణయం తీసుకుంటుందన్నారు. రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజుజనతాదళ్ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకుగాను బిజెపి 78 చోట్ల గెలిచింది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారంచేసిన కాషాయ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసంచేసుకుంది.

## బంగ్లాదేశ్ ఎంపి హత్యకేసులో పురోగతి



**కోల్‌కత్తా,జూన్ 9:** పశ్చిమబెంగాల్‌లో హత్యకు గురయిన బంగ్లాదేశ్ ఎంపి అన్వరుల్ అజీమ్ అనర్‌కేసులో పోలీసులు కొంతప్రగతిని సాధించారు. ఆయన శరీరభాగాలకోసం జరిపిన అన్వేషణలో ఒక కాలువలో మానవ ఎముకలను గుర్తించారు. ఈకేసుకు సంబంధించి కీలక అనుమానితుడిని నేపాల్‌లో అరెస్టుచేసిన పోలీసులు భారత్‌కు తీసుకువచ్చారు. ఆతడు ఇచ్చిన సమాచారం మేరకు గాలింపుచేపట్టగా బాధితుడిగా భావిస్తున్న శరీరభాగాల ఎముకలు లభ్యమయ్యాయి. వైద్యులు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో గాలింపు జరపగా ఆ కాలువలో మనిషికి సంబందించిన ఎముకలు లభ్యమయ్యాయి. వాటిని ఫోరెన్సిక్ పరీక్షకోసం పంపిస్తామని చెప్పారు. ఇతర శరీరభాగాలకోసం గాలింపు కొనసాగుతున్నదని పోలీసులు చెప్పారు. ఎంపి శరీరానికిసంబంధించిదిగా భావిస్తున్న సుమారు మూడున్నరకిలోల మాంసపు ముద్దను హత్యజరిగిన అపార్టుమెంట్‌సెప్టిక్ ట్యాంకులోనే గుర్తించారు. బంగ్లా ఎంపిని హత్యచేసిన అనంతరం ఆతడి శరీరభాగాలను ముక్కలుచేసి పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్న అంశం తెలిసిందే. అయితే కొన్ని ఇప్పటికే లభించినా అవి నిర్ధారించుకోవడం కష్టంగా ఉంది. దీనితో డిఎన్ఎ పరీక్ష నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం బాధిత ఎంపి కుమార్తె బంగ్లాదేశ్‌నుంచి కోల్‌కతానతకు వస్తుననఆనరు. ఈ హత్యకోసం ఎంపి సన్నిహితుడే నిందితులకు సుమారు ఐదుకోట్లుచెల్లించినట్లు ప్రాథమిక దర్యాప్తులో

## నవీన్‌బాబు సేవలకే
# బిజెడిలో చేరా!
## విడియో విడుదలచేసిన వికె పాండియన్

**భువనేశ్వర్, జూన్ 9:** ఒడిశాప్రజలు తనను క్షమించాలని, బిజెడీ చీఫ్ నవీన్ పట్నాయక్ విధేయుడు వికె పాండ్యన్ వ్యాఖ్యానించారు. నవీన్‌జీని శాసిస్తున్నట్లు ఆయన రాజకీయ వారసుడిగా ప్రచారం జరగడం ఎన్నికల్లో బిజెడి ఓటమి నేపథ్యంలో క్రియాశీల రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లుప్రకటించారు. ఆదివారం ఇందుకు సంబంధించి విడియో సందేశం విడుదల చేసారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చానని, ఐఎఎస్‌లో చేరి ప్రజలకు సేవచేయాలనేది తన చిన్ననాటికోరిక అని చెప్పారు. భగవంతుడయిన జగన్నాథుడు దానిని తనకు అనుమతించారన్నారు. తన మూలాలు కేంద్రపారాకు చెందినవని తమిళనాడునుంచి ఒడిశాకు తాను వచ్చానన్నారు. వికె పాండ్యన్ ఒడిశా గడ్డపైకి వచ్చిన రోజునుంచే రాష్ట్రప్రజల ప్రేమ అపారమైన గౌరవం తనకు లభించాయన్నారు. తనకున్న ఏకైక ఆస్తి తన పూర్వీకులనుంచి సంక్రమించిందని అన్నారు. ఈ జీవితకాలంలో తాను సంపాదించిన అతిపెద్ద ఆస్తి ఒడిశాప్రజల ప్రేమ ఆప్యాయం ఆదరణ మాత్రమేనన్నారు. 12 ఏళ్ల కిందటే విఆర్ఎస్‌తీసుకుని తన గురువు అయిన నవీన్‌కు సహాయం చేసేందుకే బిజెడిలో చేరినట్లు పాండ్యన్ తెలిపారు. తనకు పదవి, అధికారం కోరికల్లేవన్నారు. బిజెడిలో కూడా ఏపదవిని నిర్వహించలేదన్నారు.

# ఫేక్ సిబిఐ, ఇడి పేరిట రూ.85 లక్షలు టోకరా

**న్యూఢిల్లీ, జూన్ 9:** బహుళజాతి సంస్థలో రిటైర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ బోగస్ సిబిఐ, కస్టమ్స్, నార్కొటిక్స్, ఆదాయపు పన్ను అధికారులు అంటూ చెప్పిన వారికి భయపడి 85 లక్షలు సమర్పించుకున్న వైనం వెలుగులోకి వచినచంది. వీరంతా స్కైప్ ఆధారంగా భయపెట్టి బదలీచేయించుకున్నట్లు తేలింది.ఎపిలోని విశాఖపట్టణంలో ఇందుకు సంబంధించి కేసునమోదుకాగా ఈ మోసం ఢిల్లీలో కూడా జరిగింది. ఈ గ్యాంగ్ చెక్కురూపంలో సొమ్ముతీసుకుని రాణా గార్మెంట్స్ పేరిట ఉన్న కంపెనీకి బదలీచేసింది. ఈ కంపెనీకి హెచ్‌డిఎఫ్‌సి ఖాతా ఢిల్లీలోని ఉత్తమ్‌నగర్‌లో ఉంది. ఎఫ్ఐఆర్‌లో వివరాలప్రకారం పోలీసులు ఈ గాంగ్ హెచ్‌డిఎఫ్‌సి ఖాతానుంచి రాణా గార్మెంట్స్‌కు ఉన్న 105 ఖాతాలకు కొద్దికొద్దిగా బదలీచేసారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఉత్తమ్ నగర్‌బ్రాంచ్ కూడా పోలీసు ఫిర్యాదుచేసింది. మూడేళ్లు ఉండగానే తాను స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నానని విదేశాల్లో కొడుకును చదివించేందుకు చూస్తున్నట్లు తెలిపారు.



గతమేనెల రెండోతేదీ తనకు సెటిల్‌మెంట్ చేసారని, నాకుమారుడు వీసా అపాయింట్‌మెంట్ అదేనెల 17వ తేదీ ఉందని, అయితే మే 14వ తేదీ తనను ఈ గ్యాంగ్‌మోసం చేసి 85 లక్షలు పంపించాలని డిమాండ్‌చేసింది. విశాఖలోని క్రైమ్‌బ్రాంచ్ ఈకేసు నమోదుచేసింది. బ్యాంకులో ఉన్న కొందరు కూడా ఇందులో ఉన్నారని, ఈ గ్యాంగ్‌కు ఆయన ఖాతాకు సంబంధించి అన్నీ తెలిసిపోయాయని రిటైర్‌మెంట్ తర్వాత ఎంతమొత్తం వచ్చిందన్నది కూడా తెలుసుకని ఆయన్ను భయపెట్టినట్లు తేలింది. సమీపంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకువెళ్లి చెక్కును వేయాలని కోరారన్నారు. ఢిల్లీలో ఉత్తమ్‌నగర్ బ్రాంచ్‌లో రాణా గార్మెంట్స్‌కు కెవైసి లేదని రాణాగార్మెంట్స్‌కు వెళ్లి చూస్తే ఆ స్థలంలో వేరొక కంపెనీ ఉందని రాణా ఓనర్ ఆచూకీ తెలియరాలేదని తెలిపారు. తనపేరు అనేక మనీలాండరింగ్; నార్కొటిక్స్ కేసుల్లో ఉందని, ఆధార్‌నెంబరు ఈ కేసులన్నింటితోను లింక్ అయి ఉందన్నారు.

బోగస్ డిసిపి మరో వ్యక్తికి కాల్‌చేసి తన సీనియర్ అధికారి అని చెపుతూ ఎఫ్ఐఆర్ ఫైల్‌చేయాలని ఆదేశిస్తున్నట్లు ఫోన్‌లో తెలిపాడు. విచారణలో తేలితే మొత్తం వెనక్కి ఇచ్చేస్తామని చెప్పారు. స్కైప్‌లో ఇంటరాగేషన్ అంటూ రెండురోజులపాటు నడిపించారని, ఇంటినుంచి బయటికి వెళ్లవద్దని, ఎవ్వరినీ పిలవవద్దనిచెప్పారన్నాడు. ఇలాంటి వాటితోనే తనను భయపెట్టి 85 లక్షలు కాజేసారని వాపోయాడు. కేసునమోదుచేసిన విశాఖ పోలీసులు వాట్సాప్‌కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు. ఈ తరహా ఫిర్యాదులే తమకు సుమారు 300కోట్లకుపైగా మోసపోయినట్లు వచ్చాయని అన్నారు.

# శ్వేతసౌధాన్ని చుట్టుముట్టిన పాలస్తీనా మద్దతుదారులు



**వాషింగ్టన్, జూన్ 9:** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం పరిసరాలు నిరసనలతో దద్దరిల్లాయి. గాజా-ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలని, టెల్ అవీవ్‌కు అగ్రరాజ్యం మద్దతు ఆపేయాలని ఈ ఆందోళన జరిగింది. దాదాపు 35,000 మంది నిరసనకారులు దీనిలో పాల్గొన్నారు. వీటిని ముందే ఊహించిన అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసనలకు సంబంధించిన విడియోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఈ ఆందోళనల్లో పాల్గొన్న వారు చాలామంది ఎర్రని వస్త్రాలు ధరించి.. ఫ్రీ పాలస్తీనా, ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సాయం ఆపేయాలని నినాదాలు చేశారు.

కొందరు ఆందోళనకారులు దాదాపు 2 మైళ్ల పొడవైన బ్యానర్‌ను శ్వేతసౌధం వద్ద ప్రదర్శించారు. ఆపరేషన్ రఫాలో ఇజ్రాయెల్ రెడ్‌లైన్ దాటడంపై నిరసనగా దీనిని ప్రదర్శించారు. యుద్ధం మొదలైన నాటి నుంచి రఫాలోనే పాలస్తీనా వాసులు తలదాచుకుంటున్న విషయం తెలిసిందే. పొగ వెదజల్లే వస్తువులను శ్వేతసౌధ ప్రాంగణంలోకి నిరసనకారులు విసిరేశారు. ఈ సమయంలో అధ్యక్షుడు జోబైడెన్, ఆయన సతీమణి జిల్ ఇంట్లో లేరు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న డిడే స్మారక కార్యక్రమంలో పాలొనన్నారు.

మరోవైపు వాషింగ్టన్ డిసి మెట్రో పోలీసులు, సీక్రెట్ సర్వీస్ విభాగం దీనిపై స్పందిస్తూ.. తాము ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని వెల్లడించారు. నేరుగా శ్వేతసౌధానికి వెళ్లే రహదారి సహా పలు మార్గాలను మూసివేశారు. అమెరికాలో గత నెలలో పాలస్తీనా అనుకూల ఆందోళనలు మొదలయ్యాయి. విద్యాసంస్థల్లో తీవ్ర స్థాయిలో ఇవి జరుగుతున్నాయి. ఈ ఆందోళనల దెబ్బకు వంతెనలు, వైట్‌హౌస్‌కు దారితీసే రోడ్లను మూసేసి పోలీసులు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

# ముంబై విమానాశ్రయంలో తప్పిన పెనుప్రమాదం

**ముంబై, జూన్ 9:** వందలమంది ప్రయాణికులకు ముంబై విమానాశ్రయంలో పెనుప్రమాదం తప్పింది. ఓ ఇండిగో ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండ్ అవుతుండగా.. అదే రన్‌వేపై ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అవుతోంది. రెండింటికి మధ్య కొన్ని వందల మీటర్ల దూరమే ఉంది. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బందిని విధుల నుంచి తప్పించింది. రెండు విమానాలు ఒకే రన్‌వేపై ప్రయాణిస్తున్నాయి. ఇండోర్ నుంచివచ్చిన ఇండిగో విమానం ల్యాండ్ అవుతుండగా.. అదే సమయంలో ఎయిర్ ఇండియా విమానం తిరువనంతపురం వెళ్లేందుకు గాల్లోకి ఎగిరింది. ఈ ఘటనపై ఇండిగో స్పందించింది. తమ పైలట్ ముంబై ఎయిర్‌పోర్టు ఎటిసి సూచనలను తూచా తప్పకుండా పాటించాడని పేర్కొంది. 'జూన్ 8న ఇండిగో 6ఇ 6053 విమానానికి ఎటిసి నుంచి ల్యాండింగ్ క్లియరెన్స్ లభించింది. మాకు ప్రయాణికుల సురక్షితమే ముఖ్యం. ప్రొసిజర్ ప్రకారం ఈ ఘటనపై మేం రిపోర్టు చేశాం' అని ఒక ప్రకటనలో వెల్లడించింది. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఈ ఘటనపై ప్రకటన విడుదల చేసింది. 'ఎఐ657 తిరువనంతపురం వెళ్లే విమానానికి ఎటిసి నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాతే బయల్దేరాం. ఈ క్రమంలో సూచనల ప్రకారం మా విమానం టేకాఫ్ అయింది.

## మంత్రిపదవులు దక్కని
# స్మృతిఇరాని, అనురాగ్‌ఠాకూర్,నారాయణ్‌రాణే!

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రధాని నరేంద్రమోడీ కేబినెట్‌లోపనిచేసిన స్మృతి ఇరాని, అనురాగ్ ఠాకూర్, నారాయణ్‌రాణేలకు ఈసారి మంత్రి వర్గంలో ఛాన్స్ లభించలేదు. ఇరాని ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో పోటీచేసి 1.6 లక్షల ఓట్లతో పరాజయం చవిచూసారు. కాంగ్రెస్ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ చేతిలో ఓడిపోయారు. గత ప్రభుత్వంలో ఆమె స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసారు. ఐదేళ్లక్రితం కాంగ్రెస్‌కు పట్టుకొమ్మగా నిలిచిన అమేథిలో రాహుల్‌గాంధీని ఓడించి గెలిచారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌నుంచి ఎన్నికైన అనురాగ్‌ఠాకూర్ క్రీడలు, సమాచార ప్రసార శాఖల మంత్రిగాపనిచేసారు. కొత్తప్రభుత్వంలో ఆయనకు మళ్లీ అవకాశం దక్కలేదు. అలాగే మహారాష్ట్రనుంచి ఎన్నికైన నారాయణ్‌రాణే గతంలో ఎంఎస్ఎంఇ మంత్రిగాపనిచేసారు. మహారాష్ట్రలోని రత్నగిరి సింధుదుర్గ్ నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. పురుషోత్తం రూపాలా, అర్జున్ ముండా, ఆర్కేసింగ్, మహేంద్రనాథ్ పాండే, అశ్వినికుమార్‌చౌబే, వికెసింగ్; సాధ్విని రంజన్ జ్యోతి, సంజీవ్ బల్యాన్, దర్శన జర్డోష్, వి.మురళీధరన్, మీనాక్షిలేఖిలకు ఈసారి ఛాన్స్‌రాలేదనే చెప్పాలి. ఈసారి గత కేబినెట్‌లోపనిచేసినవారు కొందరు వచ్చారు. మోడీకి అత్యంత సన్నిహితులుగా ఉన్న అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్; నిర్మలా సీతారామన్; ఎస్ జైశంకర్; నితిన్‌గడ్కరీ, మన్సుక్‌మాండవీయ, పియూష్‌గోయల్, అశ్విని వైష్ణవ్,ధర్మేంద్రప్రధాన్, భూపేంద్ర యాదవ్; ప్రహ్లాద్‌జోషి, కిరెన్ రిజిజు, సిఆర్‌పాటిల్, ఎల్. మురుగన్, హర్‌దీప్‌సింగ్‌పూరి, ఎంఎల్ ఖట్టర్; శివరాజ్‌సింగ్ ఛౌహాన్, గజేంద్ర సింగ్‌షెకావత్, సురేష్ గోపి, జితిన్‌ప్రసాదలకు చోటు లభించింది. ఇతర పార్టీలనుంచి హెచ్‌డికుమారస్వామి, జయంత్‌చ ఔదరి, ప్రతాప్ జాదవ్, రామ్‌మోహన్‌నాయుడు, సుధేష్‌వమతో, లల్లన్ సింగ్‌లున్నారు. రాజీవ్‌చంద్రశేఖర్ శశిథరూం చేతిలో కేరళలోని తిరువనంతపురంలో పోటీచేసి ఓటమి పాలయ్యారు. అయితే గత కేబినెట్‌లో ఉన్న సీనియర్లలో మెజార్టీ సంఖ్యాపరంగా పదవులు దక్కినట్లు సమాచారం.


## ప్రమాణస్వీకారానికి
# ప్రతిపక్ష నేత హోదాలో ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 9:** ఎన్డీయేనుంచి మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఇతర కేంద్ర మంత్రుల ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్నట్లు పార్టీప్రకటించింది. రాజ్యసభ ప్రతిపక్ష నేత హోదాలో ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలకనాయకులతో సుదీర్ఘచర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్ ఈనిర్ణయానికి వచ్చింది. దీనితో ప్రమాణ స్వీకారోత్సవానికి కేవలం ఖర్గే మాత్రమే రానున్నట్లు స్పష్టం అయింది. మరోవైపు కూటమిలో భాగమైని తృణమూల్‌కాంగ్రెస్ పార్టీ ఈకార్యక్రమానికి హాజరుకాలేదు. కాగా ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకావాలని భారతీయ జనతాపార్టీ నాయకుడు ప్రహ్లాద్‌జోషి ఖర్గేకు ఆహ్వానం పలికినట్లు తేలింది. ముందురోజు పార్టీ నాయకుడు కెసి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి ఆహ్వానాలు రాలేదని ప్రకటించిన సంగతి తెలిసిందే. విదేశీ నేతలకు ఆహ్వానం పలికిన ఎన్డీయే ప్రతిపక్షాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్‌కూడా ఇదేవిదంగా స్పందించారు. ఆహ్వానాలు అందలేదని అందువల్లనే ఇండియా కూటమి హాజరు అయ్యే అంశం పరిశీలిస్తామన్నారు. కాగా రాజ్యసభ ప్రతిపక్ష నేత హోదాలో ఖర్గేకు ఆహ్వానం పంపించడంతో ఆయన హాజరవుతున్నట్లు పార్టీ ప్రకటన విడుదలచేసింది.

## హింసను ప్రోత్సహించడాన్ని
# ఏమాత్రం ఆమోదించం: కెనడా

**టొరెంటో, జూన్ 9:** హింసను ప్రేరేపించే పనులను ఏమాత్రం ఆమోదించబోమని కెనడా ప్రభుత్వం పేర్కొంది. గత వారం వాంకోవర్‌లో కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు ఇందిరాగాంధీ హత్య చిత్రాలు ప్రదర్శించడంపై కెనడా పబ్లిక్ సేఫ్టీ మంత్రి డొమనిక్ ఎల్ లిబ్లెన్స్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇటీవల ఇందిరాగాంధీ హత్య చిత్రాలను వాంకోవర్‌ల్ ప్రదర్శించారు. హింసను ప్రోత్సహించడాన్ని మేం ఎప్పటికీ ఆమోదించబోం' అని డొమనిక్ పేర్కొన్నారు. మరోవైపు ఇండో-కెనడీయన్ చట్టసభ సభ్యుడు చంద్ర ఆర్య మాట్లాడుతూ.. 'వాంకోవర్‌లోని ఖలిస్థానీ మద్దతుదారులు భారతీయ ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు సంబంధించిన చిత్రాలను ప్రదర్శించారు. హిందూ కెనడావాసుల్లో భయాందోళనలు సృష్టించడమే వీరిలక్ష్యం. కొన్నేళ్ల క్రితం బ్రాంప్టన్‌లో చేసిన కుట్రకు ఇది కొనసాగింపు మాత్రమే. కొన్ని నెలల క్రితం అమెరికాకు చెందిన ఖలిస్థానీ వేర్పాటువాది పన్నూ మాట్లాడుతూ కెనడాలోని హిందువులు తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలని బెదరించిన సంగతి తెలిసిందే.



ఆదివారం ఢిల్లీలో అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వశర్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి ఈటల రాజేందర్

# టి20లో సాఫ్ట్‌వేర్లే స్టార్ ప్లేయర్లు

## ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రాణిస్తున్న ఇంజినీర్లు



**న్యూఢిల్లీ:** క్రికెట్ అటలో ఏ దేశానికైనా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం అంత సులభం కాదు. కింది స్థాయి నుండి కష్టపడాల్సి ఉంటుంది. స్కూల్ ఏజ్ నుండి శ్రమించాలి. బెస్ట్ ట్రైనింగ్ తీసుకోవాలి. ఈ నేపథ్యంలో అటువంటి వారంతా చదువులపై ఎక్కువ సమయం కేటాయించ లేరు. దీంతో ఇంటర్నేషనల్ క్రికెటర్స్ విద్యార్హత చలా తక్కువగా ఉంటుం దనే అభిప్రాయం చలా మందిలో ఉంటుంది. కానీ అటువంటి శిక్షణలు ఏవీ లేకుండానే పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయిన క్రికెట్ ప్లేయర్లుగా ఉన్నారు. ప్రస్తుత ప్రపంచ కప్-2024లో అమెరికా చేతిలో అనూహ్య ఓటమి చెందిన పాకిస్థాన్ అందుకు కారణం సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కావడం విశేషం. సూపర్ ఓవర్‌కి దారి తీసిన ఈ మ్యాచ్‌లో అద్భుతమైన విజయం అందుకోవడంలో భారత సంతతికి చెందిన అమెరికా జట్లులోని ప్లేయర్ సౌరభ్ నేత్రావల్కర్ సూపర్ ఓవర్ బౌలింగ్ చేసిన ఘనత అందుకున్నాడు. పాక్ 6 బంతుల్లో 19 పరుగులు చేయాల్సి ఉండగా, కేవలం 13 రన్స్ ఇచ్చి అమెరికాకు చారిత్రక విజయం అందించాడు. ఈ లెఫ్ట్ అర్మ్ పేసర్ ఒరాకిల్ కంపెనీలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. క్రికెట్ మీద అసక్తితో పార్టటైమ్ క్రికెట్ అడుతున్నాడు. అతను యు-19 ప్రపంచ కప్ 2010లో భారత్ తరపున అడాడు. తదుపరి అమెరికా వెళ్లిన తర్వాత అక్కడ ఇంజినీర్ చేస్తూ ఆ దేశజట్టులో ప్రొఫెషనల్ క్రికెట్‌కూడా అడుతున్నాడు. అలాగే టీమిండియా సీనియర్ స్పిన్ అల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ఇంజనీరే. చెన్నైలోని ఎస్ఎస్ఎన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ నుండి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డిగ్రీ పొందాడు. కొంత కాలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసిన తదుపరి తనకున్న అభిరుచితో అశ్విన్ క్రికెట్‌లోకి వచ్చాడు. నప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన టెస్ట్ క్రికెటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు.

ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ 2017లో పాక్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు. ఇతను 2019 వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌కు కెప్టెన్సీ చేశాడు. నప్రస్తుతం అతడు పాక్ జాతీయజట్టులో భాగం కానప్పటకీ, క్రమం తప్పకుండా పిఎస్ఎల్ అడతాడు. సర్ఫరాజ్ కరాచీలోని దావూద్ యూనివర్సిటీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఇంజనీరుగా పనిచేశాడు. భారత్ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే బిఇ పూర్తి చేశాడు. కొంత కాలం ఇంజనీరుగా పని చేస్తూ క్రికెట్ వైపునకు మళ్లాడు. కుంబ్లే భారత్ తరపున 132 టెస్టులు, 271 వన్డేలు అడాడు. ఇప్పటి వరకూ, ఒకే టెస్టు ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన ఏకైక భారత్ బౌలర్ కావడం విశేషం.

మరో టీమిండియా మాజీ లెజండరీ బౌలర్ జవగల్ శ్రీనాథ్ కూడా వృత్తి రీత్యా ఇంజనీరు. ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలసీలో డిగ్రీ చేశాడు. మెసూరులోని జయ చామరాజేంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో బిఇ పూర్తి చేసి, ఇంజనీర్‌గా పని చేశాడు. తదుపరి శ్రీనాథ్ క్రికెట్‌లో ప్రవేశించి భారత్ తరపున 67 టెస్టులు, 229 వన్డేలు అడాడు.

# వెస్టిండీస్ అద్భుత విజయం



**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 వరల్డ్ కప్-2024 టోర్నీలో వెస్టిండీస్ అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ మెగా టోర్నీలో భాగంగా గయానా వేదికగా ఆదివారం ఉగండాతో జరిగిన మ్యాచ్‌లో 134 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. వెస్టిండీస్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేధించలేక ఉగండా ప్లేయర్లు చదికిలపడ్డారు. 174 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన ఉగండా, విండీస్ బౌలర్ల ధాటికి కేవలం 39 పరుగులకే ఆలౌట్‌తో కుప్పకూలింది. విండీస్ స్పిన్నర్ అకిల్ హుస్సేన్ 5 వికెట్లతో ఉగండా పతనాన్ని శాసించగా, జోషఫ్ రెండు, మోటీ, రస్సెల్, షెఫెర్డ్ తలా ఒక వికెట్ సాధించారు. ఉగండా బ్యాటర్లలో జుమా మియాగి 13 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగిలిన బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 173 పరుగుల భారీ స్కోర్ చేసింది. విడీస్ బ్యాటర్లలో ఓపెనర్ జాన్సన్ చార్లెస్ 42 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆండ్రే రస్సెల్ 17 బంతుల్లో 30 పరుగులు, 6 ఫోర్లుతో నాటౌట్‌గాను, రోవెమన్ పావెల్ 18 బంతుల్లో 23 పరుగులు, ఒక ఫోర్లు, ఒక సిక్స్, నిక్లాస్ పూరన్ 17 బంతుల్లో 22 పరుగులు, 3 సిక్స్‌లు చేసి రాణించారు. అలాగే రూథర్డ్ ఫర్డ్ 16 బంతుల్లో 22 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచేందుకు సాయపడ్డాడు. బ్రాన్‌డన్ కింక్ 8 బంతుల్లో 13 పరుగులు, షిఫార్డ్ 5 పరుగులకే పరిమితమయ్యాడు. ఉగండా బౌలర్లలో కెప్టెన్ మసాబా 2 వికెట్లు పడగొట్టగా నక్రాని, కెవాటియా, రామ్‌జనీ తలా వికెట్ పడగొట్టారు.

# నాల్గోసారి ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన పోలండ్ స్టార్

## ఫైనల్లో వరల్డ్ నెంబర్ వన్ ఇగా స్వియాటెక్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ నంబర్ వన్ ఇగా స్వియాటెక్ ఎర్ర మట్టిపై తనజోరును కొనసాగిస్తూ హ్యాట్రిక్ నమోదు చేసింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో వరుసగా మూడో ఏడాది ఆమె చాంపియన్‌గా నిలిచింది. దీంతో నాల్గోసారి ఫ్రెంచ్ ఓపెన్ ట్రోఫీని అందుకున్న ఘనత అందుకుంది. పారిస్‌లో జరిగిన ఫైనల్లో పోలండ్‌కు చెందిన స్వియాటెక్ 6-2, 6-1 స్కోరుతో 12వ సీడ్ ఇటలీకి చెందిన జాస్మిన్ పావ్లినిపై ఘన విజయం సాధించింది. 2022, 2023, 2024లో వరుసగా ఫ్రెంచ్ ఓపన్ నెగ్గిన స్వియాటెక్ అంతకు ముందు 2020లో కూడా ఇక్కడ విజేతగా ట్రోఫీని అందుకుంది. 2022 యూఎస్ ఓపెన్ కలిసి ఆమె ఖాతాలో మొత్తం 5 గ్రాండ్‌స్లామ్‌లు ఉన్నాయి. గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ చేరిన ఐదు సార్లూ స్వియటెక్ టైటిల్ దక్కించుకుంది. 2007 జస్టిన్ హెనిన్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్‌ను వరసగా మూడు సార్లు గెలిచిన తొలి మహిళా ప్లేయర్‌గా నిలిచింది. తొలి సారి ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరిన పావ్లిని బలమైన ప్రత్యర్థి జోరు ముందు నిలువ లేకపోయింది. తొలి సెట్‌లో స్వియాటెక్ సర్వీస్‌ను బ్రేక్ చేసి పావ్లిని 2-1తో ముందంజ వేసినా, అది అక్కడితో సరిఅయింది. పోలండ్ స్టార్ ఆ తర్వాత తన స్థాయికి తగినటులన చెలరేగిపోయి వరుసగా 10 గేములను గెలుచుకుంది. ఫలితంగా తొలి సెట్‌ను గెలుచుకోవడంతో పాటు, రెండో సెట్‌లోనూ 5-0తో విజయానికి చేరువైంది. ఈ స్థితిలో తర్వాత గేమ్‌ను ఎలాగో పావ్లిని గెచుకోగలిగినా, ఆ తదుపరి గేమ్‌ను అలవోకగా సొంతం చేసుకని స్వియాటెక్ విజేతగా నిలిచింది. 68 నిముషాల్లో ముగిసిన ఈ పోరులో స్వియాటెక్ 18 విన్నర్లు కొట్టగా, 18 అన్‌ఫోర్స్‌డ్ ఎర్ర్స్‌తో పావ్లిని తన ఓటమిని అహ్వానించింది. విజేతగా నిలిచిన స్వియాటెక్‌కు 24 లక్షల యూరోలు (భారతీయ కరెన్సీలో సుమారు 22 కోట్ల రూపాయలు) ప్రైజ్ మనీగా దక్కించుకుంది.






# వాణిజ్యం

## ఆన్‌లైన్‌లో బ్యాంకులకు కెవైసి



**ముంబై, జూన్ 9:** బ్యాంకులో ఖాతా ఉన్నా, ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నా, ఇతర ఆర్థిక కార్యకలాపాలు సజావుగా జరగాలన్నా కెవైసి వివరాలు తెలియచేయడం తప్పనిసరి. కస్టమర్ల ఖాతాకు భద్రతను పెంచడంతో పాటు, మోసా లను నివారించడంలో భాగంగా బ్యాంకులు కెవైసి వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కోరుతుంటాయి. ఈ ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో తెలియక చాలా మంది ఇబ్బందిపడు తుంటారు. ప్రస్తుతం అనేక బ్యాం కులు తమ కస్టమర్లకు కెవైసి వివరాలు ఆన్‌లైన్ లోనే అప్‌డేట్ చేసుకునే సదుపాయాన్ని అంది స్తున్నాయి. ఎస్‌బిఐ ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి 'మై అకౌంట్ అండ్ ప్రొఫైల్' సెక్షన్ కింద కనిపించే 'అప్‌డేట్ కెవైసి'పై క్లిక్ చేయాలి. ఎస్‌బిఐ అకౌంట్‌ను ఎంచుకొని 'నెక్స్ట్'పై క్లిక్ చేసి మీరు సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేయాలి. హెచ్‌డిఎఫ్‌సిలో రీ-కెవైసిని వెబ్‌సైట్‌లోనే సులువుగా చేసు కోవచ్చు. పోర్టల్‌లోని వ్యక్తిగత విభాగంలో దీనికి సంబంధించిన లింక్‌ఉంటుంది. లేదంటే బ్యాంకు నుంచి సంబంధిత ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకుని వివరాలు నింపి, పత్రాలు జోడించి దగ్గర్లోని బ్యాంకు శాఖకు పంపించాలి. లేదంటే నేరుగా బ్యాంకు శాఖలో అందించొచ్చు. ఐసిఐసిఐ నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. ఒకవేళ మీ కెవైసి అప్‌డేట్ చేయాల్సి ఉంటే స్క్రీన్‌పైనే చూపిస్తుంది. అక్కడే కనిపించే ఆథరైజేషన్ బాక్స్‌పై టిక్ చేసి 'అప్‌డేట్ త్రూ డాక్యుమెంట్ అప్‌లోడ్' ఆప్షన్‌ను ఎంచుకోండి. వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేసి పాన్ కార్డ్‌ను అప్‌లోడ్ చేయాలి. చిరునామా వివరాలను కూడా అక్కడే మార్చుకోవచ్చు. లాగిన్ వివరాలతో కెనరా బ్యాంకు వెబ్‌సైట్‌లో లాగిన అవగానే 'సర్వీసెస్) కింద కనిపించే 'రీ-కెవైసి'పై క్లిక్ చేసి వివరాలు అప్‌డేట్‌చేసేయొ చ్చు. అయితే బ్యాంకు పోర్టల్‌లో లాగిన్ అవ్వ గానే రీ-కెవైసిని పాప్-అప్ ఉంటుంది. ఆధార్ అథెంటికేషన్‌లో కెవైసి పూర్తి చేయొచ్చు.

## మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ లేఆఫ్స్..



**వాషింగ్టన్, జూన్ 9:** కరోనా ఉద్ధృతి కొనసాగిన వేళ స్టార్టప్‌లు సహా చిన్న కంపెనీలు ఎక్కువగా లేఆఫ్స్ ప్రకటించాయి. ఖర్చులు భరించలేక, రెవెన్యూ జనరేట్ చేయలేక ఇబ్బంది ఎదుర్కొన్నాయి. ఇక విధిగాని పరిస్థి తుల్లో ఉద్యోగుల తొలగింపు తప్ప మరొక మార్గం లేకపోయింది. కానీ దిగ్గజ కంపెనీల పరిస్థితి అలా కాదు. పేరు కు మాత్రం ఖర్చులు తగ్గింపు అని చెప్పుకుంటూ, ఆ మొత్తాన్ని ఏఐ వంటి కొత్త టెక్నాలజీల అభివృద్ధి దిశగా మళ్లిస్తూ డబుల్ గేమ్ ఆడుతు న్నాయి. ప్రపంచస్థాయి టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోసారి లేఆఫ్స్‌తో విరుచుకుపడింది. ఈ యేడాది జనవరిలో 10వేల మందిని తొలగించగా, మరోసారి వెయ్యి మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమైంది. ఈ మధ్యలోనూ అడపాదడపా కొద్ది మొత్తంలో సిబ్బందిని తొలగిస్తూనే వస్తోంది. కాగా ఇప్పుడు మైక్రోసాఫ్ట్ మిక్స్డ్ రియాలిటీ, అజూర్ విభాగాలపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఆ రెండు సెగ్మెంట్ ఉద్యోగులు లేఆఫ్స్ వల్ల ప్రభావితం కానున్నట్లు తెలిసింది.

ఓ పక్క ఉద్యోగులను తొలగిస్తూనే మరోపక్క మిక్స్‌డ్ రియాలిటీలోని హాలోలెన్స్ 2 ఆగ్మెంటెడ్ రియాల్టీ హెడ్సెట్ అమ్మకాలను కొనసాగిస్తామని ప్రకటిం చింది. ఇప్పటికే ఉన్న తమ కస్టమర్లకు సపోర్ట్ ఇచ్చే విషయంలో వెనకడుగు వేయమని హామీ ఇచ్చింది. రక్షణ శాఖకు సంబంధించి ఐవిఎఎస్‌కు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేసింది. మిక్స్‌డ్ రియాలిటీ హార్డ్వేర్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి పెట్టుబడులుపెట్టడం కంటిన్యూ చేస్తామని వెల్లడించింది. ఇక అజూర్ టీంపై కూడా మైక్రోసాఫ్ట్ తన మార్కును చూపిం చింది. మిషన్ ఇంజినీరింగ్, అజూర్ ఫర్ ఆపరేటర్స్ విభా గాల్లో వందలాది మందిని ఇంటికి పంపుతోంది. స్పేస్ టెక్నాలజీస్, క్వాంటం కంప్యూటింగ్ వంటి సాంకేతికల డెవలప్ మెంట్ ప్రాజెక్టుల్లో ఇది అంతర్భాగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ తొలగింపులను కంపెనీ ప్రతినిధి ధ్రువీకరించారు. కానీ ఇందుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.